


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఐదుగురు ఐపీఎస్‌ల బదిలీ 5





## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం

ముఖ్యమంత్రి సొంతూరు నారావారిపల్లె సంక్రాంతి సంబరాలతో అలరారుతోంది. పెద్ద పండుగకు నారావారిపల్లె వెళ్లిన ముఖ్యముంతి చంద్రబాబు కుటుంబం గ్రామస్తులతో కలిసి వేడుకలు చేసుకున్నారు. చిన్నారులు, మహిళలకు క్రీడల పోటీలు నిర్వహించి బహుమతుల అందచేశారు. తొలుత రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు 'తెలుగు వారికి విశిష్టమైన సంక్రాంతి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి. పాడిపంటలతో విరాజిల్లే పల్లెసీమలు మరింత కళకళలాడాలి. ఆధునికతను సంతరించుకున్నా మరచిపోని మన సాంప్రదాయాలను ఒడిసిపట్టాలి' అని పిలుపునిచ్చారు. 'గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నా'నంటూ సీఎం సతీమణి భువనేశ్వరి వ్యాఖ్యానించారు. 'పల్లె వాతావరణం మనకు ఎన్నో అనుబంధాలను గుర్తు చేస్తుంది. నిజమైన సంక్రాంతి వెల్లివిరిసింది' అంటూ లోకేష్, సతీమణి బ్రాహ్మణి వ్యాఖ్యానించారు. కొత్త ప్రభుత్వం ఇచ్చిన ధైర్యంతో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా సాగుతున్నాయి. రాష్ట్రంలో పండుగ శోభ కనిపిస్తోంది

3



గోనె సంచితో పరిగెత్తే సంప్రదాయ ఆటలో కేరింతలు కొడుతున్న దేవాన్ష్



పండుగరోజు పిల్లల ఆనందం చూసి మురిసిపోతున్న సీఎం దంపతులు



నారావారిపల్లెలో మహిళల పండుగ నృత్యం

### పండుగ పూటా

# ప్రజాసేవలోనే..

2

- సంక్రాంతి వేడుకలకు కుటుంబ సమేతంగా సొంతూరుకి వెళ్లిన సీఎం చంద్రబాబు
- క్షణం తీరిక లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు హాజరు
- సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- మహిళల స్వయం ఉపాధికి ఈ-ఆటోలు అందజేత
- అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల మానసిక వికాసానికి 'కేర్ అండ్ గ్రో"తో ఒప్పందం

సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా స్వగ్రామం నారావారిపల్లె వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడా తీరిక లేకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. సాధారణ రోజుల్లో పాలన వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే సీఎం చంద్రబాబు పండుగ పూటా ఏమాత్రం విశ్రాంతి లేకుండా గడిపారు. ఉదయం స్థానిక నేతలతో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం సొంతగ్రామం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ గ్రామాలకు అవసరమైన రోడ్లు, విద్యుత్ కేంద్రాలు, పాఠశాల భవనాలువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.



4

### శ్రీవారి భక్తులకు

## మెరుగైన సేవలు

- సమిష్టిగానే నిర్ణయాలు తీసుకుంటున్నాం
- మీడియాతో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు
- సోషల్ మీడియాలో అసత్యాలు తగదు: ఈవో
- ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు: ఏఈవో చౌదరి



4

### నారావారిపల్లెలోనూ

## ప్రజాదర్బార్

54వ రోజు ప్రజాదర్బార్‌లో సమస్యలు విన్నవించిన ప్రజలు పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ

# పండుగ పూటా ప్రజాసేవలోనే..

- సంక్రాంతి వేడుకలకు కుటుంబ సమేతంగా సొంతూరుకి సీఎం
- క్షణం తీరిక లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు హాజరు
- సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- మహిళల స్వయం ఉపాధికి ఈ-ఆటోలు అందజేత
- అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల మానసిక వికాసానికి 'కేర్ అండ్ గ్రో"తో ఒప్పందం




నారావారిపల్లె (చైతన్య రథం): సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా స్వగ్రామం నారావారిపల్లె వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడా తీరిక లేకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. సాధారణ రోజుల్లో పాలన వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే సీఎం చంద్రబాబు పండుగ పూటా ఏమాత్రం విశ్రాంతి లేకుండా గడిపారు. ఉదయం స్థానిక నేతలతో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం సొంతగ్రామం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ గ్రామాలకు అవసరమైన రోడ్లు, విద్యుత్ కేంద్రాలు, పాఠశాల భవనాలువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

### నాణ్యమైన నిత్యవసరాలకై ఒప్పందం

మహిళా సంఘాలకు చౌకైన, నాణ్యమైన నిత్యావసర సరుకులు అందజేసేందుకు ఈజీ మార్ట్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఈజీ మార్ట్ ద్వారా పలువురు మహిళలు అవగాహన కలిగేలా ఆన్లైన్‌లో నిత్యవసర సరుకులు కొనుగోలు చేశారు. మొత్తం ఎన్ని మార్టులు ఉన్నాయని మార్ట్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించగా.. ప్రస్తుతానికి కుప్పంలో ఈజీ మార్ట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, త్వరలో తిరుపతి జిల్లా అంతటా మార్టుల ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 15 మంది మహిళలకు స్వయంఉపాధి నిమిత్తం సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ-ఆటోల ద్వారా నెలకు ఆయిల్ రూపంలో రూ.12 వేల వరకూ ఆదా అవుతుందని సీఎంకు అధికారులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో 100 శాతం శారీరక, మానసిక, ప్రవర్తనా సంసిద్ధత తీసుకొచ్చేందుకు కేర్ అండ్ గ్రో సంస్థతోనూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా నారావారి పల్లె పరిధిలోని 8 అంగన్వాడీ కేంద్రాల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కుప్పంలో ప్రారంభించగా తల్లులు, అంగన్వాడీ టీచర్లు సంతృప్తిగా ఉన్నారని, చిన్నారులు కూడా యాక్టివ్‌గా వున్నారని సీఎం అన్నారు.

### అభివృద్ధి పనులకు శ్రీకారం

సొంతూరు నారావారిపల్లె నుంచే పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రగిరి మండలంలోని రంగంపేటలో రూ.1.10 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, రూ.3.2కోట్లతో కందులవారిపల్లి, చిన్నరామాపురం, ఎ.రంగంపేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నారావారిపల్లెలో రూ. 4.27 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సోలార్ రూఫ్‌టాప్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా.., పాలసీపై పూర్తి అవగాహనతో ఉన్నారా అని అధికారులను ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఇతరులకు కూడా 2 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ. 60 వేలు రాయితీ అందుతుందని, వెచ్చించిన మిగతా మొత్తాన్ని గ్రిడ్‌కు విద్యుత్ అందించడం ద్వారా ఐదారేళ్లలో తీర్చుకోవచ్చన్నారు. ఇచ్చిన పాలసీ అందరూ అర్థం చేసుకోవాలన్నారు.

### రైతులకు స్పింకర్లు, డ్రిప్ పంపిణీ

సూక్ష్మ సాగునీటి పథకంలో భాగంగా రైతులకు డ్రిప్‌లు, స్ప్రింకర్లు పంపిణీని చేపట్టారు. తిరుపతి జిల్లాలోని రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన సామాగ్రి లారీలను జెండా ఊపి ముఖ్యమంత్రి ప్రారంభించారు.









## ప్రజల మనోవాంఛలు నెరవేరాలి

### తెలుగు ప్రజలకు మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు



అమరావతి (చైతన్య రథం): సంక్రాంతి పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు కార్మిక శాఖా మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. 'తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగుజాతి ప్రజలందరికీ శుభాకాంక్షలు. మహా సంక్రాంతి పర్వదినాన ప్రజలందరి మనోవాంఛలు నెరవేరాలని, వారి కుటుంబాల్లో భోగ భాగ్యాలు, సిరి సంపదలు, ఎల్లలులేని ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నా. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి. పండుగ శుభవేళ రాష్ట్ర ప్రజలందరు, రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు.

## పల్లెలు కళకళలాడుతుంటే

### - సంతోషంగా ఉంది: డిప్యూటీ సీఎం



అమరావతి (చైతన్య రథం): పండుగ సందడితో తెలుగు రాష్ట్రాల పల్లెలు శోభాయమానంగా మారాయని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. "సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్య రాశులను లోగిళ్లకు మోసుకువచ్చే సంక్రాంతివేళ భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి. అలాంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తోంది. ఉపాధికోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలులేక కొంతవరకు పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగవేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది.. పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# సంప్రదాయాన్ని ఒడిసిపట్టాలి

## రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు

నారావారిపల్లి (అమరావతి): రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. 'మకర సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు నా శుభాకాంక్షలు. తెలుగు వారికి విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో విరాజిల్లే పల్లెసీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నా మరచిపోని మన సాంప్రదాయాలను ఒడిసిపట్టాలని ఆకాంక్షిస్తున్నాను. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈరోజు శాస్త్రపరంగా అన్ని విధాలుగా ప్రాముఖ్యత కలిగినది. అందుకే మన పెద్దలు చెప్పిన సాంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతిని మరింత ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను' అన్నారు. సంక్రాంతి నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఫోన్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నారావారిపల్లె పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గవర్నర్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పారు.

# సంతోషంగా ఉంది: భువనమ్మ



నారావారిపల్లె (చైతన్య రథం): నారావారిపల్లెలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. పల్లెలో ఆటల పోటీలు ఉత్సాహంగా జరిగాయని, విజేతలకు బహుమతులు అందచేశామన్నారు. 'గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. మహిళా శక్తికి సంక్రాంతి శుభాకాంక్షలు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు అభినందనలు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న వారికే కాకుండా పోటీలో పాల్గొన్న వారందరికీ రూ.10,116 ఇంటికి పంపుతాను. అందరూ సుఖశాంతులతో ఉండాలి' అని పేర్కొన్నారు.

### పిల్లల ఉత్సాహం పండుగను రెట్టింపు చేసింది: బ్రాహ్మణి

సంక్రాంతి పండుగ సందర్భంగా నారావారిపల్లెలో జరిగిన సంబరాలలో పాల్గొనడం సంతోషం కలిగించిందని నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి ఆనందం వ్యక్తం చేశారు. 'సాంప్రదాయ ఆటలలో ఎంతోమంది పిల్లలు పాల్గొన్నారు. వారి ఉత్సాహం పండుగ సంతోషాన్ని రెట్టింపు చేసింది. పల్లె వాతావరణం మనకు ఎన్నో అనుబంధాలను గుర్తు చేస్తుంది. నిజమైన సంక్రాంతి వెల్లివిరిసింది. అలాగే, రాష్ట్రంలోని అన్ని కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలి. సంక్రాంతి పండుగ సందర్భంగా నారావారిపల్లెలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఎంతోమంది తరలివచ్చారు. అందరినీ ఇక్కడ కలవడం, వారితో సమయం గడపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అని మంత్రి లోకేష్ భార్య బ్రాహ్మణి పేర్కొన్నారు.





## నారావారిపల్లెలో

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

### గ్రామస్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు - చిన్నారులు, మహిళలకు క్రీడల పోటీలు, బహుమతుల అందజేత









నారావారిపల్లె (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేష్, నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, బాలకృష్ణ చిన్నల్లుడు ఎంపీ శ్రీభరత్, చిన్నకుమార్తె తేజస్వినితోపాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామానికి చెందిన చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు బెలూన్ బ్లాస్టింగ్ (కాలికి బెలూన్ కట్టి తొక్కడం), గేమ్ గన్నీ బ్యాగ్స్ (గోనె సంచుల్లో నిల్చుని పరిగెత్తడం) వంటి ఆటల పోటీలను సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్ ప్రారంభించి తానూ పాల్గొన్నారు. చిన్నారులు ఆటలు ఆడుతున్న సమయంలో సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని సీఎం అభినందించారు. అందరినీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వారి పేరు, ఏం చదువుతున్నారు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలందరికీ బ్యాగులను బహుమతిగా అందించారు. మహిళలకు భువనేశ్వరి, బ్రాహ్మణి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతితోపాటు పాల్గొన్నవారందరికీ బహుమతులు అందించారు. అనంతరం పలువురు బాధితులు, దివ్యాంగులు, వృద్ధులు తమ సమస్యలపై సీఎంకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నారావారిపల్లెలోనూ ప్రజాదర్బార్

## పండగపూటా ప్రజాసేవలో మంత్రి లోకేష్

## 54వ రోజు ప్రజాదర్బార్‌లో సమస్యలు విన్నవించిన ప్రజలు - పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ

నారావారిపల్లె (చైతన్య రథం) కష్టాల్లో ఉన్నవారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.. తన నారావారిపల్లె పర్యటనలో 54వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు నారావారిపల్లె వచ్చిన మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసిన ప్రజలు.. తాము ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలపై వినతి పత్రాలు అందించారు. వైసీపీ హయాంలో తన భర్త గుర్రం ఏకాంబరాన్ని అప్పటి మంత్రి పెద్దిరెడ్డి బంధువులు హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని కమ్మపల్లె గ్రామ పంచాయతీ దిన్నెహరిజనవాడకు చెందిన గుర్రం కోకిల మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతోపాటు ఏ అండాలేని తమ కుటుంబానికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీనైన తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, తనకు ఇంటిస్థలం, ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నమయ్య జిల్లా కలకడ మండలం పోతువారిపల్లెకు చెందిన కె వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేటలోని తన ఎకరం భూమిని కోనంటి రామప్ప, కె.వెంకటచౌదరి కబ్జా చేసేందుకు






ప్రయత్నిస్తున్నారని, వారినుంచి తన భూమిని కాపాడాలని గొంది వెంకట సుబ్రహ్మణ్యం విన్నవించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వెలుగు సిబ్బంది సమ్మెకాలాన్ని సాధారణ సెలవుగా ప్రకటించి వేతనం మంజూరు చేయడంతోపాటు నిలిచిపోయిన వార్షిక ఇంక్రిమెంట్ అందేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెర్ప్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

వెలుగు సిబ్బంది సర్వీసును 62 ఏళ్లకు పెంచాలని, పేస్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలతో మరణించిన వారి కుటుంబసభ్యులకు కారుణ్యనియామకం కింద అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని వివిధ పాఠశాలల్లో 12 ఏళ్లుగా ఒప్పంద ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తనకు 2021-22 ఏడాది నుంచి రెన్యువల్ చేయలేదని, తిరిగి కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లా గడ్డంవారిపల్లికి చెందిన ఎన్ జయశ్రీ విన్నవించారు. పశుపోషణ ఆధారంగా జీవించే తమకు గోకులంషెడ్లు మంజూరు చేయాలని చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కమ్మపల్లికి చెందిన గ్రామస్థులు కోరారు. తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రి ఆరోగ్యశ్రీ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తనను ఉద్యోగంనుంచి తొలగించారని, తిరిగి ఇప్పించాలని కె గౌతమి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి... త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.





# శ్రీవారి భక్తులకు మెరుగైన సేవ



- సమష్టిగానే నిర్ణయాలు తీసుకుంటున్నాం
- మీడియాతో టీటీడీ ఛైర్మెన్ బీఆర్ నాయుడు
- సోషల్ మీడియాలో అసత్యాలు తగదు: ఈవో
- ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు: ఏఈవో

తిరుమల (చైతన్య రథం): తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టీటీడీ ఛైర్మెన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టీటీడీ ఈవో, అదనపు ఈవోలతో కలసి ఛైర్మెన్ మీడియా సమావేశం నిర్వహించారు. శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చనేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టీటీడీ ఛైర్మెన్‌కు, ఈవో శ్యామలరావుకు మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు.

వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు సీఎం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామన్నారు.

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారం తగదు: ఈవో

టీటీడీకి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని ఈవో జె శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని సూచించారు. టీటీడీ పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టీటీడీ ఛైర్మెన్, ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు. సమన్వయ లోపం అసలు లేదన్నారు. ఛైర్మెన్‌ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు. గత ఆరు నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టీటీడీలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్‌లైన్ మోసాలపట్ల అప్రమత్తంగాఉంటూ టీటీడీ విజిలెన్స్ విభాగం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. టీటీడీలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్నేళ్లుగా జరుగుతోందన్నారు.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానమిస్తూ.. తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్మెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టీటీడీ పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జనరద్దీని ఎలా అదుపు చేయాలి? జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్ , భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టీటీడీ ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జనరద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ విచారణ జరుగుతోందని, న్యాయవిచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

### ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు

తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్యచౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. వచ్చే రోజుల్లో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్‌కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. విచక్షణ కోటాను, మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

చైతన్యరథం





# తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి

- ప్రతి లోగిట్లో కాంతులు వెల్లివిరియాలి
- అందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది
- ఏపీపై సూర్య భగవానుడి ఆశీస్సులు ఉంటాయి
- రాష్ట్రాభివృద్ధి విజనరీ చంద్రుడికే సాధ్యం
- సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ (చైతన్య రథం): తెలుగువారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి కమలాలక్ష్మీ దంపతులు అంగరంగ వైభవంగా విజయవాడలోని నివాసంలో నిర్వహించారు. మొదటిగా భోగిమంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించి గంగిరెడ్లు, బసవన్న విన్యాసాలు తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కమలా లక్ష్మీ పతంగులను ఎగరేసి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు మాట్లాడుతూ తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అంటూ, ఇది రైతుల పండుగగా అభివర్ణించారు. సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని గుర్తుచేసేదే సంక్రాంతి పండుగన్నారు. సూర్య భగవాణుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి. ప్రకృతి సహకరించాలని దానికి ఆ సూర్య భగవానుడి కరుణా కటాక్షం ఉండాలన్నారు. సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవుళ్లందరి ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు



జరుగుతుందన్నారు.

### మూడేళ్లలో అమరావతి

వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు వన్ రాజధానిని నిర్మించబోతున్న కూటమి సర్కారుకు, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకి 14గంటలు కష్టపడుతున్నారన్నారు. భావితరాల అభివృద్ధే అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేసి నియోజకవర్గ ప్రజల తాగు, సాగు నీటి కష్టాలు తీర్చేది కూటమి ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రాభివృద్ధికి గొప్ప విజన్‌తో పని చేస్తున్న యువనేత నారా లోకేష్‌కు రాష్ట్ర ప్రజలు పూర్తి సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి 20 కోట్లతో చేపట్టిన ప్రణాళికలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

### ఒక్కొక్కటిగా హామీలు నెరవేరుస్తున్నాం

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఐదు ముఖ్య దస్త్రాలపై ముఖ్యమంత్రి సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు. పేదలకు పెన్షన్‌ను 3 వేల నుండి 4 వేలకు పెంచడమే కాక, 3 నెలల బకాయిలను కూడా అందించారన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని, రాష్ట్రంలోని 61 లక్షలమంది వృద్ధులు, దివ్యాంగులకు 1నే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నేరువేరుస్తుందని మంత్రి కొలుసు వివరించారు.



## ఫ్లెమింగో ఫెస్టివ్‌కు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

*తిరుపతి, జనవరి 13: పక్షుల పండుగ ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 ఈనెల 18 నుంచి 20 వరకూ మూడు రోజులపాటు వైభవంగా తిరుపతి జిల్లాలోని 5 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. నేలపట్టు, అటకానితిప్ప, సూళ్లూరుపేట, బీవీపాలెం, శ్రీసిటీ నందు నిర్వహించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫెస్టివ్‌కు ఆహ్వానించారు. సోమవారం రాత్రి నారావారిపల్లినందు సీఎం స్వగృహంలో జిల్లా టూరిజం కౌన్సిల్ ఛైర్మన్, కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కలిశారు. సీఎంకు ఆహ్వాన పత్రాన్ని అందించి ఫెస్టివ్‌కు హాజరుకావాలని గౌరవప్రదంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.*

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ

అమరావతి (చైతన్య రథం): ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేహౌండ్స్ విభాగంలో అస్సాల్ట్ కమాండర్లుగా ఉన్న ఈ బ్యాచ్‌కు చెందిన అధికారులందరికీ ఏఎస్పీలుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవజ్యోతి మిశ్రాను చింతపల్లి ఏఎస్పీగా, నంద్యాల ఏఎస్పీగా మండా జావళి అల్ఫోన్‌ను నియమించారు. రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామనాథ్ హెగ్డే, కాకినాడ ఏఎస్పీగా దేవరాజ్ మనీష్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేశారు.

## తిరుమల ఘాట్‌లో ప్రయాణాలు జాగ్రత్త

తిరుమల (చైతన్య రథం): తిరుమల ఘాట్ రోడ్‌లో దట్టమైన పొగమంచు కారణంగా వాహన దారులు జాగ్రత్తగా ప్రయాణించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. తిరుమలకు వెళ్లే రెండవ ఘాట్‌లో దట్టమైన పొగమంచు కారణంగా ఎదురుగా ఉన్న వాహనాలు సరిగ్గా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. వాహనదారులు ఘాట్ రోడ్డులో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఇదిలావుంటే, శ్రీవారి లడ్డూ విక్రయ కేంద్రంలో సోమవారం 47వ కౌంటర్‌లో యూపీఎస్ వైరు కాలడంతో దట్టమైన పొగ వ్యాపించింది. అప్రమత్తమై సిబ్బంది పొగను అదుపు చేశారు.



## తిరుమల పరకామణిలో చోరీ: విచారణలో విస్తుపోయే నిజాలు

తిరుమల (చైతన్య రథం): తిరుమల పరకామణిలో బంగారం బిస్కెట్ చోరీ కేసు కీలక మలుపు తిరిగింది. మొన్న 100 గ్రాముల బంగారు బిస్కెట్ దొంగిలిస్తూ దొరికిపోయిన పెంచలయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. తిరుపతికి చెందిన వీరిశెట్టి పెంచలయ్య శ్రీవారి పరకామణిలో అగ్రిగోస్ కంపెనీ ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగిగా గత రెండేళ్లనుంచి పనిచేస్తున్నాడు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పరకామణిలోని గోల్డ్ స్టోరేజ్ గదిలో ఉంచే బంగారు వస్తువులను తస్కరించడం మొదలుపెట్టాడు. పెంచలయ్య తీరుపై అనుమానం రావడంతో తితిదే విజిలెన్స్ సిబ్బంది నిఘా పెట్టారు. జనవరి 11న మధ్యాహ్నం గోల్డ్ స్టోరేజ్ గదిలోవున్న 100 గ్రాముల బిస్కెట్‌ను దొంగిలించి ట్రాలీకి ఉన్న పైపులలో దాచిపెట్టాడు. తనిఖీల సమయంలో భద్రతా సిబ్బంది గుర్తించగా అక్కడి నుంచి పరారయ్యాడు. విజిలెన్స్ సిబ్బంది ఫిర్యాదు మేరకు తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పెంచలయ్యను అదుపులోకి తీసుకుని విచారించగా.. పరకామణిలో గతంలో చేసిన చోరీల విషయం వెలుగులోకి వచ్చింది. అతనినుంచి 555 గ్రాముల బంగారు బిస్కెట్లు, 100 గ్రాముల ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వాటిమొత్తం విలువ సుమారు రూ.46లక్షలు ఉంటుంది. ఈ కేసులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన తిరుమల వన్ టౌన్ పోలీసు సిబ్బందిని తిరుమల అదనపు ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని 30 మందికి గాయాలు

*చంద్రగిరి (చైతన్య రథం): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం భాకరాపేట కనుమదారి మొదటి మలుపులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఘటనలో రెండు బస్సుల్లోని దాదాపు 30మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. మదనపల్లి నుంచి తిరుపతికి వస్తున్న మదనపల్లి ఎక్స్‌ప్రెస్ తిరుపతి నుంచి పీలేరుకు వెళ్తున్న బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మదనపల్లి ఆర్టీసీ బస్సు డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కోగా.. అతికష్టం మీద అతన్ని బయటకు తీశారు. చంద్రగిరి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను 108లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. చంద్రగిరి పోలీసులు రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సులను తొలగించి రాకపోకలు క్రమబద్ధీకరించారు.*



## నిమ్మాడలో సంక్రాంతి సంబరాలు... పాల్గొన్న అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): సంక్రాంతి వేళ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడలో గ్రామస్థులతో ముచ్చటించారు. సొంతూళ్లో సంక్రాంతి వేడుకలను జరుపుకుంటున్నారు. భోగి పండగ వేళ కింజరాపు కుటుంబం అంతా ఒకే చోట చేరి ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. సిరి సంపదలతో రాష్ట్రం తులతూగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అనంతరం తనను కలిసిన గ్రామస్థులతో ముచ్చటించి, వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పండుగ వేళ సకల శుభాలూ కలగాలని, కూటమి ప్రభుత్వం వ్యవసాయదారులకు అండగా ఉండేందుకు నిరంతరం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రైతుల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాగ ద్వేషాలకు అతీతంగా గ్రామాలలో ఈ పెద్ద పండుగ చేసుకోవాలని, పల్లెల వృద్ధే దేశాభివృద్ధి అని అన్నారు. ఆయన వెంట కింజరాపు హరి వర ప్రసాద్, గ్రామస్థులు ఉన్నారు.

## రూ. లక్ష నజరానా ప్రకటించిన ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): శాసనసభ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల శాతం వచ్చినందుకు పలాస నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌత శిరీష లక్ష రూపాయలు నజరానా ప్రకటించారు. ఇందులో భాగంగా 23వ వార్డు లో అత్యధిక ఓట్ల శాతం వచ్చినందుకు గాను ఒక లక్ష రూపాయలు వార్డు అభివృద్ధి నిమిత్తం అందజేశారు. పలాస నియోజకవర్గంలో 41,000 మెజార్టీ తెప్పించి అగ్రగంగా నిలిపించాలని అన్నారు. తాము అనుకున్నట్లుగా అత్యధిక మెజార్టీ ఇచ్చినటువంటి పంచాయతీలు వార్డులకు రూ. 2 లక్ష చొప్పున అందిస్తామని గతంలో ప్రకటించినట్లుగా ఈరోజు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలాస నియోజకవర్గం మన ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జబాబురావు, నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లోడగల కామేశ్వరరావు, టీడీపీ నాయకులు బి. నాగరాజు, ఎస్. నవీన్ ఈ. రవిశంకర్ గుప్తా, ఎం. నరేంద్రబాబు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ఏపీ




విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రగతి దిశగా పరిపాలిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం వచ్చాక ఏడు నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువెళ్తున్నారన్నారు. బయోటెక్నాలజీ, ఈవీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. సంక్రాంతి శుభవేళ చాలా రోజుల నుంచి పెండింగ్‌లో వున్న పలు సమస్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కారం చూపారన్నారు. గత ఐదేళ్ళలో పెండింగ్‌లో వున్న సుమారు రూ.6,750 కోట్ల బకాయిలను విడుదల చేసి వివిధ వర్గాల్లో వెలుగులు నింపారన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలను విడుదల చేసినట్లు చెప్పారు. బకాయిల్లో ఉపాధ్యాయ, ఉద్యోగుల జీపీఎఫ్ కింద రూ.519 కోట్లు, పోలీసుల సరెండర్ లీవుల కోసం రూ.788 కోట్లు విడుదల చేసి సుమారు 54,900 మందికి ప్రయోజనం చేకూర్చామన్నారు. జిల్లాలో 2 లక్షల 70 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు రెండు రోజుల్లోనే డబ్బులు జమ చేయడం వల్ల రైతులు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. ముఖ్యమంత్రి పరిపాలనపై నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామిక వేత్తలు ఆసక్తి కనబర్చుతున్నారన్నారు. తాటిపూడిలో బోటు షికారును ఏర్పాటు చేశామని, రాయ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, భోగాపురం విమానాశ్రయం పూర్తయితే ఉపాధి అవకాశాలు మరింత విస్తృతమౌతాయన్నారు. సమావేశంలో క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంధి అర్జున మహేశ్వరరావు, టీడీపీ నాయకులు కడగల అనందకుమార్, చొప్పా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్



పొన్నూరు (చైతన్యరథం): భూమి మీద ఎంతో మంది పుడుతుంటారు, గిడుతుంటారు. కానీ, కొంత మంది మాత్రమే చరిత్ర పుటల్లోకి ఎక్కుతారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. అలాంటి మహానుభావుల్లో నందమూరి తారక రామారావు ఒకరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం పెదపాలెంలో నందమూరి తారక రామారావు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర, గుంటూరు జిల్లా అధ్యక్షులు తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ టీడీపీ నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం పెద్దపాలెంలో రైతు సేవ కేంద్రం సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పురాణాల్లోని రాముడు, కృష్ణుడు ఎలా ఉంటారో ఎవ్వరికీ తెలీదు. కానీ, ఏ తెలుగింటికి వెళ్లి అడిగినా ఆ రూపాల్లో ఉన్న తారక రాముడినే చూపిస్తారన్నారు. వీరయ్య చౌదరి శాసనసభ్యులుగా మంత్రిగా ఈ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలు చూరగున్నారని, పార్టీ రైతులకు ప్రాధాన్యత ఇచ్చి స్థాపించిన డైరీ 200 కోట్ల నుంచి 2వేల కోట్లకు అభివృద్ధి చెందినదని అన్నారు. ఈ సంవత్సరం 2025లో ధూళిపాళ్ల నరేంద్ర మంచి ఉన్నత స్థానంలో ఉంటారని కాంక్షించారు.

## బొబ్బిలి ప్రాంతానికి రెండు భారీ పరిశ్రమలు



బొబ్బిలి (చైతన్యరథం): బొబ్బిలి ప్రాంతానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కృషితో రెండు భారీ పరిశ్రమలు రాబోతున్నాయని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని చెప్పారు. పారిశ్రామికవాడలో స్థలాలు తీసుకొని బ్యాంకు రుణాలు పొంది కొంతమంది పరిశ్రమలు ఏర్పాటు చేయడం లేదని, ఇకపై అలాంటి వాటికి చెక్ పెడుతున్నట్లు తెలిపారు. బొబ్బిలి పట్టణానికి సువర్ణముఖి నది నుంచి నీటిని తీసుకువచ్చే పథకానికి మంత్రి నారాయణ పచ్చజెండా ఊపారని, త్వరలో పనులు జరుగుతాయని చెప్పారు. తోటపల్లి నుంచి తాగునీటిని వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి గ్రామానికీ అందజేస్తామన్నారు. కొంతమంది అధికారులు ఇంకా పాత పద్దతులు మానుకోలేదని, వైఖరి మార్చుకోకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అవినీతి రహిత పాలన అందించాలని కోరారు. బొబ్బిలి, తెర్లాం, బాడంగి మండలాల్లో పలు రహదారులకు శాశ్వత మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి దాడితల్లి బైపాస్ వరకు ఉన్న రహదారి మరమ్మతులకు బుడా నుంచి రూ.65 లక్షలు కేటాయించామని ఎమ్మెల్యే తెలిపారు.

## రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం



శ్రీకాకుళం (చైతన్యరథం): అరసవల్లిలో శ్రీసూర్యభగవానుడి 'రథసప్తమి' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిద్దామని కేంద్రపౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. రథసప్తమిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో.. పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 4 నుంచి మూడు రోజులపాటు రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అరసవల్లిలో ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలసి మంత్రులు సందర్శించారు. ఇంద్ర పుష్కరిణి, క్యూలైన్లు, మాఢవీదులను పరిశీలించారు. రథసప్తమి ఏర్పాట్లపై సమీక్షించారు. అలాగే ఆలయ ఆవరణలో తొలగించాల్సిన కట్టడాలకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... తిరుపతిలో మాదిరిగా భక్తులు వేచి ఉండేందుకు గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక ఆకర్షణగా మూడురోజుల పాటు శ్రీకాకుళంలో హెలీకాప్టర్ చక్కెర్లు కొడుతుందని.. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా సమష్టిగా అన్ని శాఖలు పనిచేయాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా.. ఏర్పాట్లలో భాగంగా దుకాణాలు తొలగించడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించారు. దీనిపై చర్యలు తీసుకుంటామని.. ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

రథసప్తమి వేడుకల్లో ప్రతి భక్తుడికీ ఆదిత్యుడి దర్శనం కల్పించేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశించారు. అధికారులతో సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. 'రథసప్తమి వేడుకలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి కూడా దాదాపు 2 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి. ప్రతి భక్తుడికీ సులభతర దర్శనం లభించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గతంలో జరిగిన పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పోలీసు బందోబస్తు, పారిశుద్ధ నిర్వహణ, భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు.. ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలి. చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల'ని సూచించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ రథసప్తమికి సమాయత్తం అవుతున్నామని తెలిపారు. డోనర్ పాస్ ఉన్న వారికి ఈ నెల 20 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించామని వెల్లడించారు. పాస్‌లు కలిగి ఉన్న వారంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. శ్రీకాకుళం నగరానికి చెందిన భక్తులు సాయంత్రం సమయంలో దర్శనాలకు వచ్చేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. తద్వారా ఒకే సమయంలో వచ్చే రద్దీని నియంత్రించి దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భద్రాజీ, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి బాబ్జి, దేవదాయశాఖ అధికారులు, టీడీపీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# దళితులను దగా చేసిన వ్యక్తి జగన్

- టీడీపీతోనే దళితులకు న్యాయం : గోరంట్ల బుచ్చయ్య



రాజమహేంద్రవరం (చైతన్యరథం): దవళేశ్వరంలో జరిగిన రాజమండ్రి రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం దళిత నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితులందరికీ న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు చేయబోతుందని, ఎస్సీ వర్గీకరణకు పట్టుబట్టవద్దని, అలాగే దళితులు అందరూ కలసి ఒక్కటిగా ఐకమత్యం కలిగి ఉండాలని కోరారు. గత ప్రభుత్వం దళితులు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీలను పూర్తిగా విస్మరించినదని, జగనన్న ఇళ్ల పేరుతో అందరినీ దగా చేసిందని, అలాగే తెలుగుదేశం హయాంలో ఇచ్చిన టిడ్కో ఇళ్ళు కూడా లబ్ధిదారులకు అప్పగించకుండా వాటి రంగులు వాటిపై అప్పులు తెచ్చిందని, దీని వలన లబ్ధిదారులు కూడా బ్యాంకులకు బకాయి పడ్డారని మండిపడ్డారు. హౌసింగ్ బడ్జెట్ అంతా కేంద్ర ప్రభుత్వ నిధులేనని, ఐఏవై శాంక్షన్ ఉన్నా కూడా సొంతంగా స్థలం ఉన్నవారికి కూడా లోన్ మంజూరు చేయలేదని అన్నారు. గత ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలు లేకుండా చేసారని, కేంద్ర నిధులకు మ్యాచింగ్, హౌసింగ్ లోన్లు ఇవ్వలేదని అయన అన్నారు. గతంలో టీడీపీ హయాంలో గిరిజన ప్రాంతవాసులైన 6000 మంది ఎస్టీలకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వగా వారందరికీ మంచి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. త్వరలో తిరిగి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ప్రారంభిస్తామని తద్వారా ఉద్యోగ కల్పన కూడా చేస్తామని తెలిపారు. మొన్నటి ఎన్నికలో తన విజయానికి దళితులు చాలా అండగా నిలిచారాని, పేదవాడే తనకు ప్రధానం అని తెలిపారు. అలాగే ఆశా వర్కర్స్ అంగన్వాడీ వర్కర్స్ యొక్క పెండింగ్ గౌరవ వేతన సమస్య త్వరలో పరిష్కారం కాబో తున్నదని తెలిపారు.గత ప్రభుత్వం దళితులకు ఏమీ ప్రయోజనం కలగలేదని త్వరలో దళితులందరికీ న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. మన అంబేద్కర్ చేసిన రాజ్యాంగ బద్దంగా దళితులు నడుచుకుంటూ రిజర్వేషన్ ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే బ్రిటిష్ కాలం నాటి చర్చి ఆస్తులు కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారని, కావున వాటిని క్రిస్టియన్స్ భావితరాలకోసం తప్పక పరిరక్షించుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం త్వరలో విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లిస్తుందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో గత 6 నెలల్లో 21 కోట్లతో కొత్త సీసీ రోడ్లు వేసి అభివృద్ధి చేశామని తెలిపారు. అలాగే ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ భవిష్యత్లో పూర్తిచేస్తామని, గత ప్రభుత్వం కొన్ని ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ ని సచివాలయాలుగా మార్చిందని, వాటిని తిరిగి కమ్యూనిటీ హాల్స్‌గా మారుస్తామని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, మోడీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేసే దిశలో నడుస్తుందని, దళితసోదరులు అభివృద్ధికి ఎప్పుడూ తాను వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. సభత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని, త్వరలో ప్రభుత్వ భూములు కామన్ సైట్స్ సర్వే చేయించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి నియోజకవర్గంలో హౌసింగ్ సమస్యను నిర్మూలిస్తామన్నారు. పెద్ద పెద్ద సన్మాలకన్నా, ఈ చిరు సన్మానం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారందరితో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భారీగా కోడి పందేలు... చేతులు మారుతున్న కోట్లు



కాకినాడ (చైతన్యరథం): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగ అంటే మొదటగా గుర్తుకు వచ్చేది కోడిపందేలు. వీటిలో పందేలు కాయడానికి ఎంతోమంది ఉత్సాహం చూపిస్తుంటారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఈ పందేలను ఆడేవారు కానీ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో కోడి పందేలు ఆడుతున్నారు. దీని ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందనే ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు సరదాగా మొదలైన పందేలు.. ఇప్పుడు ఒక వ్యాపారంగా మారాయని చెప్పొచ్చు. ఈ పందేలను ఆడటానికి బలంగా ఉన్న కోడి పుంజులను ఎంపిక చేసుకుంటారు. కొన్ని నెలల ముందునుంచే వాటికి పౌష్టికాహారం పెట్టి పందేల్లో రాణించేలా శిక్షణ ఇస్తారు. దీని కోసం ఎంత ఖర్చయినా భరిస్తారు. ఇలా పెంచిన కోడి పుంజులను పందేల సమయంలో బరిలోకి దింపుతారు. కొంతమంది వీటి ద్వారా నిమిషాల వ్యవధిలో లక్షలు సంపాదిస్తుంటే.. మరికొంతమంది లక్షలు పోగొట్టుకుంటుంటారు.

# పాలకొల్లులో ఘనంగా సంక్రాంతి సంబరాలు

- మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలు



పాలకొల్లు ( ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీల్లో ప్రథమంగా మహిళల విభాగంలో సిద్దిపేట జిల్లా జట్టు, పురుషుల విభాగంలో విశాఖపట్నం జిల్లా జట్టులు నిలిచి ఫీల్డ్‌ను, నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను క్రీడాకారులు అందుకున్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు మూడు రోజులపాటు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలను ప్రముఖ ఆడిటర్ దివంగత కలిదిండి రామరాజు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు సోమవారం రాత్రి జరిగిన ముగింపు సభలో రామానాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, సినీ గాయకుడు చేగొండి అనంత శ్రీరామ్, సినీ నటుడు ప్రదీప్, సినీ నిర్మాత వాకాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల విభాగంలో ద్వితీయ స్థానంలో ఎన్.బి.పి ట్రస్ట్ విజయవాడ జట్టు, తృతీయ స్థానమును విశాఖ జిల్లా జట్టు, నాలుగోవ స్థానమును కడప స్పోర్ట్స్ జిల్లా జట్టు, ఐదో స్థానమును నిజామాబాద్ జిల్లా జట్టులో కైవసం చేసుకొని బహుమతులు అందుకున్నారు. పురుషుల విభాగంలో ద్వితీయ స్థానమున ప్రకాశం జిల్లా జట్టు, తృతీయ స్థానమును పశ్చిమగోదావరి జిల్లా జట్టు, నాలుగో స్థానమును విజయవాడ జిల్లా జట్లు కైవసం చేసుకుని క్రీడాకారులు బహుమతులు అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు లతో పాటు అనేక ప్రాజెక్టులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వ సంకల్పమన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రధాని మోదీ సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రజా ప్రభుత్వమైన కాటమీ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

# గోదారోళ్ల కొత్తల్లుడికి 500 వంటకాలతో విందు

యానాం (చైతన్యరథం): కొత్తగా పెళ్లయిన చిన్న అల్లుడుడికి 500 వందల రకాల ఐటమ్స్‌తో అదిరిపోయే విందు ఏర్పాటు చేశారు. వివరాల్లోకెళ్తే.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో పండగలంటే చేసే హడావిడి అంతాఇంతా కాదు. ఇంటికొచ్చిన చుట్టాలను మర్యాదలతో కట్టిపడేయటం గోదావరి జిల్లా వాసుల ప్రత్యేకత. కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు సత్యభాస్కర్ వెంకటేశ్వరి దంపతుల రెండవ కుమార్తె హరిణ్యకు విజయవాడకు చెందిన పారిశ్రామికవేత్త సాకేత్‌తో ఇటీవల వివాహం అయింది. కొత్తగా పెళ్లయి వచ్చిన చిన్నల్లుడిని సంక్రాంతి పండగకు ఆహ్వానించి 500 రకాలతో ప్రత్యేక విందును ఏర్పాటు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు అత్తా, మామలు. వివిధ రకాల శాకాహారం, పిండి వంటలు, స్వీట్లు, డ్రై ఫ్రూట్స్, పండ్లు ఇలా 500 వందల రకాలు కప్పులలో ఉంచి వాటిని అందంగా అలంకరించి.. అల్లుడు సాకేత్ కుమార్తె హరిణ్యకు ఇద్దరికి విందు ఏర్పాటు చేశారు. అత్తవారింట్లో ఏర్పాటు చేసిన విందుకు అల్లుడు సాకేత్ ఉబ్బితబిబ్బయ్యాడు. శాఖాహారంలో ఇన్ని రకాల వంటకాలు ఉంటాయని ఇప్పుడే తెలిసిందని అల్లుడు సాకేత్ తెగ మురిసిపోయాడు.



# ఉన్నది కోనసీమలోనా... కేరళలోనా !

ఆత్రేయపురం (చైతన్యరథం) : కేరళ తరహాలో ఆత్రేయపురంలో నిర్వహించిన పడవ పోటీల్లో జంగారెడ్డిగూడెం, పల్నాడు జిల్లాల జట్లు విజేతలుగా నిలిచాయి. రెండు జట్లకూ చెరో లక్ష చొప్పున నగదు బహుమతిని ప్రకటించారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరుతో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పడవ పోటీల్లో 11 జిల్లాలకు చెందిన 12 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కోనసీమలో సంక్రాంతి సంబరాలను ప్రతిష్మాత్మకంగా నిర్వహించింది. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరుతో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో పలు జిల్లాల నుంచి 180 మంది క్రీడాకారులతో కూడిన 11 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కొత్తపేట, రాజోలు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, దేవవరప్రసాద్, పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించారు.



చుట్టూ కొబ్బరి చెట్లు.. పచ్చని చేల నడుమ గోదారమ్మ ఒడిలో పడవలు పరుగులు పెట్టాయి. ఉన్నది కోనసీమలోనా.. కేరళలోనా అనే అనుభూతి కలిగించేలా పోటీలు ఉత్సాహంగా సాగాయి. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో నిర్వహిస్తున్న సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ పోటీలు సందడిగా సాగాయి. బొబ్బర్లంక ప్రధాన కాలువలో నిర్వహిస్తున్న పోటీలకు చక్కటి ఆదరణ లభించింది. ప్రసిద్ధి చెందిన డ్రాగన్ బోట్ రేస్, కయాకింగ్ బోటింగ్ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 11 జట్లకు చెందిన 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నువ్వా నేనా అంటూ ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు తరలి రావడంతో ఆత్రేయపురంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్యేలు దేవవరప్రసాద్, బండారు సత్యానందరావు, పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ పర్యాటక రంగానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు.


## భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే మాధవి భోగి మంటలను వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే సిరులు తెచ్చే పండుగ అని, గుంటూరు పశ్చిమ నియోజకర్గంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలను జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. నగరానికి పల్లె శోభ సంతరించుకునేలా, సంప్రదాయ దుస్తులు ధరించి, చిన్న పిల్లలకు భోగిపళ్లు పోసి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పిండివంటలు స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారని, ఆటపాటలతో ఈ సంక్రాంతి సంబరాలు సాగబోతున్నాయని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో చిరస్థాయిగా ఈ సంబరాలు నిలిచిపోయేలా ఏర్పాట్లు చేశామని, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఎమ్మెల్యే మాధవి తెలియజేశారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి

- ప్రవాసాంధ్రులను ఆహ్వానించిన మన్నవ మోహనకృష్ణ



న్యూజెర్సీ /గుంటూరు (చైతన్యరథం): అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అభినందన సభకు ప్రవాసాంధ్రులు వేలాదిగా హాజరైయారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అమెరికా వెళ్లిన సందర్భంగా అమెరికాలోని న్యూజెర్సీలో మన్నవ మోహనకృష్ణ మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి అమెరికా దేశవ్యాప్తంగా మన్నవ మోహనకృష్ణ ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, ప్రవాసాంధ్రులు భారీగా వేలాది మంది ఆత్మీయ సమావేశంలో పాల్గొని మన్నవ మోహనకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... నా మీద అభిమానంతో అమెరికాలోని అనేకచోట్ల నుంచి వేలాదిమంది ఈ ఆత్మీయ సమావేశానికి వచ్చి నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ ఇంత మంచి బాధ్యతలు ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ కోసం చేసిన కృషిలో గానీ, ప్రజాసేవలో గానీ మీరంతా నాకు అందించిన సహకారాన్ని మర్చిపోలేనివని ప్రవాసాంధ్రులతో మన్నవ మోహనకృష్ణఅన్నారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు, నైపుణ్యాలను పెంపొందించే విధంగా అవసరమైన సాంకేతిక సహకారంతో కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో టెక్నాలజీని మరింత విస్తృత పరచటానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని మన్నవ మోహనకృష్ణ ప్రవాసాంధ్రులకు పిలుపునిచ్చారు.



# ప్రగతిపథంలో రాష్ట్రం : ఎంపీ కేశినేని శివనాథ్

- విజయవాడ ఎంపీ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు
- భోగి వేడుకల్లో పాల్గొన్న కేశినేని శివనాథ్ దంపతులు



విజయవాడ (చైతన్యరథం): గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నిరాశ, నిస్పృహలతో ఏ పండుగను సంతోషంగా జరుపుకోలేదని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండుగను చాలా ఆనందంగా జరుపుకుంటున్నారని, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి పరంగా రాష్ట్రంలో ప్రతి రోజు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి వేడుకల్లో ఎంపి కేశినేని శివనాథ్, సతీమణి కేశినేని జానకి లక్ష్మీతో కలిసి పాల్గొని భోగి మంటలు వెలిగించారు. అనంతరం ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి వేడుకల్లో భాగంగా ఎంపి కేశినేని శివనాథ్ చిన్నారులకు భోగిపండ్లు పోశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో లేని విధంగా సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి చేసుకోవటానికి వివిధ రాష్ట్రాల నుంచి, విదేశాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో రాష్ట్రానికి తరలిరావటం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం పెంచిన పెన్షన్ అందించటంతో పాటు, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ ముందు ఉద్యోగులకు పాత బకాయిలు సైతం చెల్లించటం జరిగిందన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంలో మరింత పురోగతి సాధిస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును స్ఫూర్తిగా తీసుకుని ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, ఏపి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సాయిచరణ్ యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న), టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు చెన్నుపాటి గాంధీ, గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, టీడీపీ నాయకులు జి.వి.నరసింహారావు, యెర్నేని వేదవ్యాస్, గొల్లపూడి నాగేశ్వరరావు, కొడూరు ఆంజనేయ వాసు, పటమట సతీష్, సంకె విశ్వనాథం, అబీద్ హుస్సేన్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మైలవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. నవ్యాంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవం వస్తున్నట్లుగా తెలుగు ప్రజలంతా భావిస్తున్నారని అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని గొల్లపూడి గ్రామంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ భోగి వేడుకల్లో పాల్గొన్నారు. భోగి మంటలు వేసి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. పాలపొంగళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. గంగిరెద్దుల విన్యాసాలు తిలకరించారు. ముందుగా సాంప్రదాయబద్ధంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కోలాట నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వచ్చే సంక్రాంతి నాటికి ఈ సంబరాలు మరింత రెట్టింపు అవుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అందరూ బాగుంటేనే నిజమైన సంక్రాంతి

## సింగన్నగూడెంలో పూజా కార్యక్రమం నిర్వహించి సాంప్రదాయ సంబరాలు ప్రారంభించిన 'ఆళ్ళ'



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని సింగన్నగూడెం గ్రామంలో రంగన్నగూడెం రూరల్ డెవలెప్మెంట్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరంలాగే ఈరోజు ఉదయం సాంప్రదాయ సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఇష్టదైవం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గ్రామ ప్రముఖులు, సాగునీటివినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రిబ్బన్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం ఆర్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు పి.ఏ.సి.ఎస్ మాజీ ఛైర్మన్ తుమ్మల ధశరధరామయ్య, ఆర్.ఆర్.డి.ఎస్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సమ ఉజ్జీలుగా ఉండి ఎన్.ఆర్.ఐ లు, ప్రజాప్రతినిధులు, గ్రామ టీడీపీ నాయకుల సమక్షంలో సాంప్రదాయ కోడిపందేలను నిర్వహించి భోగి, సంక్రాంతి విశిష్టతలను యువతీయువకులకు గ్రామ ప్రజలకు వివరించారు.









# పొట్టిపల్లి గ్రామస్తులకు సంక్రాంతి కానుక అందజేసిన ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి (చైతన్యరథం): సంక్రాంతి సంబరాలలో భాగంగా కొండాపురం మండలం ఇసుకదామెర్ల పంచాయతీ పొట్టిపల్లి గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం గ్రామస్తులకు సంక్రాంతి కానుక అందజేశారు. ముందుగా పొట్టిపల్లి గ్రామంలోని శ్రీ రాములవారి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు సంక్రాంతి కానుకలు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తోందని అన్నారు. మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నియోజకవర్గం లోని ప్రతి ఒక్క గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను స్థాపించి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి మన ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

### సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే కాకర్ల

జలదంకి మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సంక్రాంతి సంబరాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ఆడపడుచులకు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆడపడుచులకు అండగా ఎల్లప్పుడు మన ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని యువత అంతా గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి దానిని తరిమి కొడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శిలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

## ◆పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో మహిళలు, చిన్నపిల్లలు, పెద్దలు ప్రముఖులు పెద్దఎత్తున రాజకీయాలకతీతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పోటీలలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఒకవైపు, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మరోవైపు బరిలో నిలిచి క్రీడాకారులు ఉత్సాహపరిచారు. తాడు లాగుడు వంటి పోటీలలో రెండు జట్లుగా ఏర్పడి జరిగిన ఈ పోటీలు అధ్యంతం ఆసక్తిగా సాగాయి. ముగ్గులు, స్పూన్ అండ్ లెమన్ వంటి అనేక పోటీలలో డాక్టర్ లక్ష్మీ ముందుండి మహిళలను నడిపించడం మహిళల్లో ఉత్సాహాన్ని నింపడం పిల్లల్లో కేరింతలు కొట్టించడం ఇలా సంక్రాంతి సంబరాలు దర్శి నగరంలో అంబరాన్నంటాయి.

పోటీలలో గెలుపొందిన వారికి, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతులు గొట్టిపాటి లక్ష్మీ – కడియాల లలిత్ సాగర్ చేతులమీదుగా అందజేశారు. వారితో పాటు దర్శి లక్ష్మీ నారాయణ, రామారావు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ.. మన కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో ప్రతిరోజు పండగేనని అన్నారు. ఈ సంక్రాంతి అభివృద్ధి సంక్రాంతిగా మనం జరుపుకుంటున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఏడు నెలల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ముఖ్యంగా దర్శి ప్రాంతంలో






గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు డ్రైన్ల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పనకు 15 కోట్లతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రధాన రహదారుల మరమ్మతులకు మరో ఐదు కోట్లతో పనులు చేపట్టామన్నారు. చక్కటి పల్లె వాతావరణంలో అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు.

### విజేతలకు బహుమతులు అందజేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి గొట్టిపాటి లక్ష్మి బహుమతులు అందజేశారు.

ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి దర్శి చందనకు సాంసంగ్ ఫ్రిడ్జ్‌ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేతులమీదుగా అందజేశారు. రెండో బహుమతి మోరవాణి ప్రత్యుషకు నారపుశెట్టి పాపారావు చేతుల మీదుగా అందజేశారు. మూడో బహుమతి పావని జానకికి లక్ష్మీనారాయణ, రామారావు చేతుల మీదుగా అందజేశారు. నాలుగవ బహుమతి గెలుపొందిన పీరామ్ మేఘనకు జోష్ మిక్సర్ గ్రైండర్‌ని కలువకొలను చంద్రశేఖర్ బాబు (శేఖర్ పంతులు) చేతుల మీదుగా అందజేశారు. ఐదో బహుమతి పుప్పాల ఆ ఉనూషకు ప్రీతి మిక్సర్ గ్రైండర్‌ని నారపుశెట్టి పిచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే లెమన్ అండ్ స్పూన్ పోటీలో సీనియర్, జూనియర్‌గా గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. తాడులాగు పోటీలో గెలుపొందిన టీమ్‌కి బహుమతులు అందించారు. మ్యూజికల్ చైర్స్ పోటీలలో గెలుపొందిన వారికి, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆకర్షనీయమైన బహుమతులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు.





# మంత్రి మండిపల్లికి టీడీపీ నేతల భోగి శుభాకాంక్షలు

రాయచోటి (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పుష్పగుచ్చాలు అందజేసి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరంలో ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఇల్లు శాంతి సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జిల్లా ప్రజలకు వేమిరెడ్డి దంపతుల సంక్రాంతి శుభాకాంక్షలు

నెల్లూరు (చైతన్యరథం): ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచి సుఖ సంతోషాలు పంచే మకర సంక్రాంతి సందర్భంగా ప్రతిఒక్కరూ ఆనందోత్సాహాలతో వర్ధిల్లాలని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా వారు నెల్లూరు పార్లమెంట్, కోవూరు నియోజకవర్గ ప్రజానీకం, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం



పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పునకు నాంది పలకాలని కోరారు. సంక్రాంతి, కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సకల జనహితమే లక్ష్యంగా ప్రగతిపథం దిశగా పయనిస్తోందన్నారు. ప్రజలు సిరి సంపదలు, భోగ భాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న మాజీ మేయర్ భానుశ్రీ

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో సోమవారం లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని నెల్లూరు నగర మేయర్ నందిమండలం భానుశ్రీ, వారి అల్లుడు వినోద్‌కుమార్ తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మరిన్ని శాశ్వత సభ్యత్వాలు నమోదు చేసుకొనేలా చూడాలని ఆయన సూచించారు.









భోగి పండుగ వేడుకల్లో పాల్గొన్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

# వైభవంగా శాంభవీదేవి రథోత్సవం

◆ పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం (చైతన్యరథం): కోసిగి మండలం అర్లబండ గ్రామంలో వెలిసిన శ్రీ శాంభవీదేవి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. శ్రీ వెంకమాంబ కృష్ణావధూత పీఠాధిపతుల పిలుపు మేరకు గౌరవ అతిథులుగా మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి హాజరై మంత్రాలయం ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చుడి చిన్న సిద్ధాప్ప, జ్ఞానేష్, తోవి రామకృష్ణ, నడిగినేని అయ్యన్న, చింతగేని నర్సిరెడ్డి, తాయన్న, వక్రని వెంకటేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీ యువనేత రితీష్‌రెడ్డి సమక్షంలో ఇద్దరు శాశ్వత సభ్యత్వం స్వీకరణ

బద్వేల్ (చైతన్యరథం): బద్వేల్ మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మన్యం సుధాకర్‌రెడ్డి, ఎల్‌ఎస్‌పి చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి ఇరువురు నియోజకవర్గ సమన్వయకర్త, యువ నాయకుడు రితీష్‌రెడ్డి సమక్షంలో చెరో లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా మన్యం సుధాకర్‌రెడ్డిని, ఈగ వెంకట రమణారెడ్డిలనూ నియోజవర్గ సమన్వయకర్త రితీష్‌రెడ్డి అభినందించారు. టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని రితీష్ రెడ్డి స్పష్టం చేశారు. బద్వేల్ మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు (ఏవో) మన్యం సుధాకర్‌రెడ్డి యువ నాయకుడు, నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచడానికి రితేష్ రెడ్డి చేస్తున్న కృషి అమోఘం అన్నారు. అదేవిధంగా శాశ్వత సభ్యత్వం తీసుకున్న తర్వాత బాధ్యత మరింత పెరిగిందని, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, బిజువేముల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుసంక్షేమమే సంక్రాంతి

మైదుకూరు (చైతన్యరథం): దేశానికి అన్నం పెట్టే రైతు క్షేమాన్ని కోరే పర్వదినమే సంక్రాంతి అని ఆత్రేయ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, నెల్లూరుకు చెందిన అష్టావధాని డాక్టర్ సూరపరాజు జనార్ధన రావు అన్నారు. సోమవారం శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం సంయుక్తాధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన రావు మాట్లాడుతూ, ఈ సంక్రాంతి సర్వ జనావళికి శుభక్రాంతి, నవక్రాంతి కావాలన్నారు. కరోనా వైరస్ కారణంగా గతంలో ప్రజలు ఎంతోమంది ప్రాణాలను కోల్పోయారని, మరో మహమ్మారి వైరస్ బారిన పడకుండా




ప్రజలు తగిన జాగ్రత్తలు వహించి, ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ ,డాక్టర్, గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ, భోగి పండుగ ప్రజలందరిలో భోగభాగ్యాలను కలుగజేయాలని, మన రెండు తెలుగు రాష్ట్రాలు సర్వతో ముఖాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి .వి .మనోజ్ కుమార్, సభ్యులు విజయలక్ష్మి, వేణుగోపాల్, , వినీల కుమారి, నాగసుధ, చైత్ర పాల్గొన్నారు.







# శ్రీశైలం మల్లన్న సన్నిధిలో కనుల పండువగా భోగి వేడుకలు

శ్రీశైలం (చైతన్యరథం): భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో సోమవారం భోగి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా భోగిమంటలు వేశారు. ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈవో శ్రీనివాసరావు దంపతులు, ప్రధాన అర్చకులు హెచ్ వీరయ్య, అర్చకులు, ఆలయ పర్యవేక్షకులు హరియనాయక్, భద్రతా విభాగం పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్చకస్వాములు, వేదపండితులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి భోగి మంటలు వేశారు. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉన్నది. భోగిమంటలతో అమంగళాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని పండితులు పేర్కొన్నారు. సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏటా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భోగిమంటలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

### చిన్నారులకు భోగిపండ్ల వేడుక

భోగి పండుగ సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో సోమవారం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు వందమంది ఐదేళ్లలోపు పిల్లలకు భోగిపండ్లు వేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గొబ్బెమ్మలు, గొబ్బి పాటలు, హరిదాసులు, చలిమంటలతో సంక్రాంతి పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడి ఉందన్నారు. సంక్రాంతి వేడుకలు భోగితో మొదలవుతాయన్నారు. భోగినాడు చిన్నారులకు భోగిపండ్లు పోయడం సంప్రదాయంగా వస్తున్నదన్నారు. మహత్తర కార్యక్రమాన్ని భ్రమరాంబ, మల్లికార్జున క్షేత్రంలో జరుపుకుంటున్న చిన్నారులందరూ ఎంతో అదృష్టవంతులని పేర్కొన్నారు. చిన్నారులందరికీ స్వామి అమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లవేళలా లభిస్తూ ఉండాలన్నారు.

చిన్నారులకు రేగుపండ్లు పోయడంలో పలు వైజ్ఞానిక అంశాలు కూడా ఇమిడి ఉన్నాయని తెలిపారు. అంతకు ముందు అర్చకులు, వేదపండితులు సంకల్పాన్ని పఠించారు. ఆ తర్వాత గణపతిపూజ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచార పూజలు నిర్వహించారు. చివరగా రేగుపండ్లు, చిన్న చిన్న చెరకుముక్కలు, పూలరేకులతో కలిపి పిల్లల తలచుట్టూ మూడుసార్లు తిప్పి ఈ భోగిపండ్లను పోశారు. ఈ భోగిపండ్లను వేయడంతో పిల్లలకు పీడలు తొలగి, దృష్టిదోషాలు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని పండితులు పేర్కొన్నారు. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుందని.. భోగిపండ్లను పోయడం వల్ల బ్రహ్మరంధ్రం ప్రేరేపించబడుతుందని, దాంతో మెదడు ఉత్తేజాన్ని పొంది పిల్లల్లో జ్ఞానశక్తి పెరుగుతుందని వివరించారు.

### వైభవంగా ఆరుద్రోత్సవం

ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మల్లికార్జున స్వామికి వార్షిక ఆరుద్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవం సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాసపూర్వక లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున స్వామివారి ప్రాతఃకాల పూజల అనంతరం ఉత్సవంలో భాగంగా ప్రధాన పురవీధుల్లో నందివాహనసేవ నిర్వహించారు. లోక కల్యాణం కోసం దేశం సుభిక్షంగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని సంకల్పం పఠించారు.

అనంతరం మహాన్యాసాన్ని జరిపి స్వామివారికి లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పలు ఫలరసాలు, ఆలయప్రాంగణంలోని మల్లికాగుండ జలాలతో అభిషేకం శాస్త్రోక్తంగా జరిపారు. ఆ తర్వాత స్వామివారికి అన్నాభిషేకం చేశారు. అనంతరం పలు రకాల పుష్పాలతో, బిల్వదళాలతో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. సోమవారం వేకువ జామున 3గంటలకు మంగళవాయిద్యాల అనంతరం 3.30 గంటలకు సుప్రభాత సేవ.. ప్రాతఃకాల పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేపు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శివాజీ గోపుర ద్వారమండపంలో నందివాహన సేవ నిర్వహించారు.




# త్రివేణి సంగమం.. భక్తజన సంద్రం



◆ఘనంగా ఆరంభమైన మహా కుంభమేళా
◆ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక
◆తొలి రోజే 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు
◆భారీగా తరలివస్తున్న యాత్రికులు



ప్రయాగరాజ్: త్రివేణి సంగమం.. భక్తజన సంద్రమైంది. భారీగా తరలివస్తున్న భక్తజనంతో త్రివేణి సంగమం కిక్కిరిసిపోయింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా ప్రారంభమైంది. గంగా, యమునా, సరస్వతీ నదుల సంగమ ప్రదేశం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. పుష్య పౌర్ణమి అయిన సోమవారం తెల్లవారుజాము నుంచే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమానికి చేరుకొని పవిత్ర స్నానాలు చేస్తున్నారు. భక్తుల పూజలతో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఉదయం 9.30 గంటల వరకు 60 లక్షల మందికిపైగా పవిత్ర స్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

45 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు, పర్యాటకులు రానున్నారు. మొత్తం 35 కోట్ల మంది వస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నదిలో నిరంతరం పహారా కాసేందుకు ప్రత్యేకంగా తేలియాడే పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. అటు చిన్నచిన్న పడవలపై భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నారు.

**ఆధ్యాత్మిక వారసత్వం కుంభమేళా: మోదీ**

కుంభమేళా ప్రారంభంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "భారతీయ విలువలు, సంస్కృతిని గౌరవించే కోట్లాది మందికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. విశ్వాసం, భక్తి, సంప్రదాయాల సంగమంతో ఎంతోమందిని ఒకచోట చేర్చింది. మన దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుంది. పవిత్ర స్నానాలు ఆచరించి, భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంత మంది రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.



10 వేల ఎకరాల్లో కుంభమేళాకు ఏర్పాట్లు జరిగాయని, ఏ సమయంలోనైనా 50 లక్షల మంది నుంచి కోటి మంది ఉండగలిగేలా సౌకర్యాలను కల్పించామని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు. భద్రత కోసం 55 పోలీస్ స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 45 వేల మంది పోలీసులను మోహరించింది. సాధువులకు సంబంధించిన 13 అఖాడాలు కుంభమేళాలో భాగం కానున్నాయి.



ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం.

దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశీ పౌరులు కూడా పుణ్యస్నానాలు చేస్తున్నారు. సాధువులు లక్షలాదిగా తరలివస్తున్నారు. 45 రోజులపాటు సాగనున్న మహా కుంభమేళాకు యూపీ ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించడంతోపాటు అడుగడుగునా సీసీ కెమెరలాను ఏర్పాటు చేసింది. డ్రోన్ కెమెరాలతో పరిస్థితులను పరిశీలిస్తున్నది. ఎన్‌డీఆర్‌ఎఫ్ వాటర్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది. 10 వేల ఎకరాల పరిధిలో ఆధ్యాత్మిక నగరాన్ని ఏర్పాటు చేశారు. యాత్రికులకు ఇబ్బంది లేకుండా 1.6 లక్షల టెంట్లను, 1.5 లక్షల మరుగు దొడ్లను నిర్మించారు. భద్రత కోసం 55 పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతోపాటు 45 వేల మంది పోలీసులను మోహరించారు. భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించడంతోపాటు అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. డ్రోన్ కెమెరాలతో పరిస్థితులను పరిశీలిస్తున్నది. ఏఐ టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు.

కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఈరోజు ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

**తొలిరోజే 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు**

తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారం పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా లక్షలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు.

# కశ్మీర్‌లో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

శ్రీనగర్: జమ్ము కశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్–లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి.



ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీనిని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది.

గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతా బలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్–లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.



# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు

◆హాజరైన పీఎం నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: ఢిల్లీలోని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సోమవారం సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, పీవీ సింధు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు.

# భారత్ సరిహద్దులో చైనా సైనిక విన్యాసాలు

**◆అప్రమత్తమైన భారత్**

టిబెట్‌లోని అత్యంత ఎత్తైన ప్రదేశంలో చైనా భారీగా సైనిక విన్యాసాలను మొదలుపెట్టింది. అత్యంత కఠిన ప్రదేశాల్లో యుద్ధ సన్నద్ధత, లాజిస్టిక్స్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పీఎల్ఏ వీటిని నిర్వహిస్తోంది. ఇండియన్ ఆర్మీ ఫౌండేషన్ డే ఇంకొన్నాళ్లలో ఉండనగా చైనా వీటిని మొదలుపెట్టడం గమనార్హం.

షింజియాంగ్ మిలటరీ కమాండ్‌కు చెందిన రెజిమెంట్ వీటిని చేపట్టింది. అత్యాధునిక సైనిక టెక్నాలజీ, ఆల్ టెర్రెన్ వెహికల్స్, అన్ మ్యాన్డ్ సిస్టమ్స్, డ్రోన్లు, ఎక్సో స్కెలిటెన్స్ వంటి వాటిని ఈ విన్యాసాల్లో వినియోగిస్తున్నారు. మరోవైపు వీటిని దృష్టిలో ఉంచుకొని భారత దళాలు అప్రమత్తమయ్యాయి.

తాజాగా బీజింగ్ చేపట్టిన లాజిస్టిక్స్ సపోర్ట్ ఎక్సర్‌సైజులు చాలా వ్యూహాత్మకమైనవి. అత్యంత ఎత్తైన ప్రదేశాల్లో యుద్ధం వేళ వేగంగా



దళాలకు అవసరమైన పరికరాలు, ఆహారం వంటివి సరఫరా చేయడంపైనా సాధన చేస్తున్నారు. ఈ విన్యాసాలు చేపట్టిన ప్రదేశం కూడా లడఖ్‌ను ఆనుకొని ఉంది. ఇక్కడి వాతావరణం కారణంగా శారీరకంగా ఎదురయ్యే సవాళ్లను తట్టుకొనేలా చైనా దళాలు ఎక్సోస్కెలిటెన్లు వినియోగించడం విశేషం.

2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకొన్న భారత్-చైనా సైనిక ఘర్షణ తర్వాత ఈ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. పలుమార్లు సైనిక-దౌత్య స్థాయిల్లో చర్చలు జరిపి పరిస్థితిని కొంత శాంతపర్చారు. బలగాలను వెనక్కి తీసుకొనే అంశంపై గతేడాది అక్టోబర్‌లో కీలక ఒప్పందం జరిగింది.

భారత సైన్యం కూడా హిమాలయాల్లో పోరాటపటిమను పెంచుకొనేందుకు ఏటా హిమ్ విజయ్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో వివిధ దళాల సమన్వయంతో ఆపరేషన్లు నిర్వహించడంపై సాధన చేశారు. చైనా దళాల కదలికలను గుర్తించేందుకు వీలుగా అత్యాధునిక నిఘా వ్యవస్థలు, ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లను భారత్ వినియోగిస్తోంది. సరిహద్దుల్లో కీలకమైన రోడ్లు, వంతెనలు, సొరంగాలు నిర్మాణాలను భారత్ వేగవంతం చేసింది. దీంతో దళాల కదలిక మరింత సులువుగా జరిగేలా చేసింది.



## కార్చిచ్చు వేళ.. దొంగల హల్‌చల్!

**◆అందినకాడికి దోచుకుంటున్న 29 మంది అరెస్ట్**

అమెరికాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరుభూమిని తలపిస్తోంది. ఖరీదైన ఇళ్లు, కార్లు, విలువైన సామగ్రి మంటల్లో కాలిబూడిదవుతున్నాయి. చాలామంది ధనవంతులు, సెలబ్రిటీలు తమ సామాన్లు, కార్లను ఇళ్లలోనే వదిలేసి బతుకుజీవుడా అంటూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఈ విపత్తును కొందరు అవకాశంగా చేసుకొని దోపిడీలకు పాల్పడుతుండటం గమనార్హం.

బిలియనీర్లు, హాలీవుడ్ స్టార్స్ వదిలేసి వెళ్లిన ఇళ్లను దోపిడీ దొంగలు దోచుకుంటున్నారు. ఇప్పుడు స్థానిక పోలీసులకు ఇది ఓ సవాల్‌గా మారింది. కార్చిచ్చు కారణంగా జనాలను రక్షించడంతో పాటు ఇటు దొంగతనాలను అరికట్టాల్సి రావడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకూ దొంగతనాలకు పాల్పడుతున్న 29 మందిని అరెస్ట్ చేశారు. వారిలోని ఓ వ్యక్తి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది వేషం ధరించి మరీ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారందరినీ అరెస్ట్ చేశారు. దొంగతనాలను అరికట్టేందుకు షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తోంది.

**24కు పెరిగిన కార్చిచ్చు మృతులు**

వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇళ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది.

## మా దేశాన్ని ఎప్పటికీ మీకు అమ్మకానికి పెట్టం..

**◆ట్రంప్‌నకు కెనడా ప్రతిపక్ష నేత జగ్మీత్‌సింగ్ హెచ్చరిక**



త్వరలో అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ కెనడాను తమ దేశంలో 51వ రాష్ట్రంగా విలీనం కావాలని పలుమార్లు ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలను ఖలిస్థానీ మద్దతుదారు, నేషనల్ డెమొక్రటిక్ పార్టీ నేత జగ్మీత్‌సింగ్ తీవ్రంగా ఖండించారు. "డొనాల్డ్ ట్రంప్‌నకు నేనొక సందేశం ఇవ్వాలనుకుంటున్నాను. మేము మా దేశాన్ని (కెనడా) ఎప్పటికీ మీకు అమ్మకానికి పెట్టం. మీరు కోరుకుంటున్నది ఇప్పుడే కాదు.. ఎప్పటికీ జరగదు. మా దేశంపై మాకెంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. ట్రంప్ నుంచి దానిని రక్షించుకోవడానికి ఎటువంటి పోరాటానికైనా ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని జగ్మీత్‌సింగ్ అన్నారు.

అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తున్న సమయంలో భవనాలకు అంటుకున్న మంటలను ఆర్పడానికి తమ అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారని.. అదే తమ వ్యక్తిత్వమని ఆయన అన్నారు. తాము వారి పొరుగుదేశాలకు మద్దతిస్తామన్నారు. ట్రంప్ అంటున్నట్లు కెనడాపై సుంకాలు విధిస్తే అమెరికా దానికి ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తాము కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అన్నారు.

ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం కెనడా ప్రధాని ట్రూడో.. ట్రంప్‌తో భేటీ అయ్యారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేనిపక్షంలో సుంకాలు పెంచుతానని ట్రంప్ హెచ్చరించారు. అంతేకాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రూడోకు చురకలంటించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోను వ్యంగ్యంగా సంబోధించారు.

కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో రాజీనామా చేసిన అనంతరం విలీనంపై ట్రంప్ మాట్లాడుతూ.. 'కెనడాలో మెజారిటీ ప్రజలకు 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావడం ఇష్టమే అని అన్నారు. ఆ దేశంతో భారీ వాణిజ్యలోటును, ఇస్తున్న రాయితీలను అమెరికా ఇక ఎంతోకాలం భరించలేదని జస్టిన్ ట్రూడోకు తెలుసు కాబట్టే, రాజీనామా చేశారని పేర్కొన్నారు. కెనడా అమెరికాలో విలీనమైతే ఈ సుంకాలు, అధిక పన్నులు ఉండవని.. నిరంతరం చుట్టుముట్టి ఉండే రష్యా, చైనా నౌకల ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. అయితే ఈ ప్రతిపాదనకు కెనడా వైపు నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు.



## థాయ్‌లాండ్‌లో క్యాసినోకు చట్టబద్ధత!

బ్యాంకాక్: క్యాసినో, గ్యాంబ్లింగ్‌కు సంబంధించి ప్రతిపాదిత బిల్లుకు థాయ్‌లాండ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది అమల్లోకి వస్తే థీమ్, వాటర్ పార్కులు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ వంటి టూరిజం కాంప్లెక్సుల్లో క్యాసినోల ఏర్పాటుకు అనుమతికి వీలుంటుంది. ఇందుకు సంబంధించిన బిల్లు వివాదాస్పదమైనప్పటికీ.. పర్యటకానికి మరింత ఊతమివ్వడంతోపాటు ఉద్యోగాల కల్పన కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రభుత్వం వెల్లడించింది.

థాయ్‌లాండ్‌లో ప్రభుత్వం నిర్వహించే గుర్రపు పందేలకు మాత్రమే అనుమతి ఉంది. కానీ, అక్రమ బెట్టింగ్ మాత్రం దేశ వ్యాప్తంగా భారీ స్థాయిలో కొనసాగుతున్నది. ఇటువంటి అక్రమ జూదం సమస్యను పరిష్కరించడంతో పాటు ఆదాయాన్ని పెంచడం, థాయ్‌లాండ్‌లో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యాలతో తాజా నిర్ణయం తీసుకున్నామని ప్రధాని మంత్రి పేటోంగ్టార్న్ పేర్కొన్నారు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం.. 20ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారికి క్యాసినోలకు అనుమతి ఉండదు. విదేశీయులకు ఉచిత ప్రవేశం. కాగా థాయ్ పౌరులు మాత్రం 148 డాలర్ల ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

## ట్రంప్‌తో విభేదించిన వాన్స్!



డొనాల్డ్ ట్రంప్- జేడీ వాన్స్ ఇంకా ప్రమాణస్వీకారం కూడా చేయలేదు. అప్పుడే ఇద్దరికీ కొన్ని అంశాల్లో స్వల్ప అభిప్రాయ భేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. 'క్యాపిటల్ హిల్' ఘటనలో నిందితులకు క్షమాభిక్ష అంశంపై వారు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నారు. ఇప్పటికే వారికి తన అధికారాలను ఉపయోగించి కేసుల నుంచి విముక్తి కల్పిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. మరోవైపు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వాన్స్ మాత్రం సహజంగానే వారికి ఎటువంటి క్షమాభిక్ష ఇవ్వకూడదని చెబుతున్నారు.

తాజాగా ఫాక్స్ న్యూస్‌లో జరిగిన కార్యక్రమంలో వాన్స్ మాట్లాడుతూ "ఇది చాలా సింపుల్. నాడు మీరు శాంతియుతంగా ఆందోళన చేసినట్లైతే.. మిమ్మల్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ఓ గ్యాంగ్ సభ్యుల్లా ట్రీట్ చేసేది. మీకు క్షమాభిక్ష కూడా లభించేది. కానీ, ఒకవేళ మీరు ఆ రోజు హింసకు పాల్పడితే.. మీకు క్షమాభిక్ష రాదు. దీనిపై కొంత అస్పష్టత ఉంది. జనవరి 6వ తేదీ నాటి అల్లర్లకు సంబంధించి చాలామంది అమాయకులు విచారణను ఎదుర్కోవడం సరికాదు. దానిని మనం సరిచేయాలి" అని వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలపై క్యాపిటల్ హిల్స్ ఘటనకు మద్దతు తెలిపేవారు వాన్స్‌ను తీవ్రంగా విమర్శించడం మొదలుపెట్టారు. దీనికి మళ్లీ సామాజిక మాధ్యమం ఎక్స్ లో ఆయన వివరణ పోస్టు చేశారు.


మొదటగా నేను చెప్పేది ఏమిటంటే.. జే (జనవరి 6) ఖైదీల నిధికి నేను కూడా విరాళం ఇచ్చాను. నేను సెనెట్ బరిలో నిలిచిన వేళ ఈ విషయాన్ని చాలామంది విమర్శించారు. నేను చాలా ఏళ్లుగా వీరిని రక్షిస్తున్నాను.

రెండోది.. నాడు జనసమూహంలో ఫెడరల్ ఇన్ఫార్మర్లు ఉన్నారు. వారికి క్షమాభిక్ష లభిస్తుందా..? అలాగని నేను అనుకోను. అధ్యక్షుడు ప్రతి కేసును తాను పరిశీలిస్తానని చెప్పారు. (నేను కూడా అదే చెబుతున్నాను) అలా అంటే కొంత వెనక్కి తగ్గినట్లు కాదు. అన్యాయంగా జైళ్లకు వెళ్లినవారిని రక్షిస్తాం. ఎవరి ప్రభావానికో లోనై రెచ్చిపోయిన వారు, చెత్త విచారణలు ఎదుర్కొంటున్నా వారు కూడా వీరిలో ఉన్నారు" అని రాసుకొచ్చారు.

తాను అధికారం చేపట్టిన తొలిరోజే క్యాపిటల్ హిల్స్ ఘటనలో నిందితులకు క్షమాభిక్షను ప్రకటిస్తానని ట్రంప్ చెప్పారు. ఇటీవల ఎన్బీసీ మీట్ ద ప్రెస్‌లో కూడా మాట్లాడుతూ వీలైనంత త్వరగా దీనిని పూర్తి చేస్తానని పునరుద్ఘాటించారు. 2020 జనవరి 6వ తేదీన జోబైడెన్ విజయం తర్వాత ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్ హిల్ భవనం వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. ఆ తర్వాత వారు అడ్డంకులు తొలగించుకొని ఆ భవనంలోకి చొరబడి అరాచకం సృష్టించారు. 100 మంది పోలీసులు నాడు గాయపడ్డారు. దాదాపు 1,500 మందిపై దీనికి సంబంధించి కేసులు నమోదు చేశారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025.. తెలుగు కుర్రాడికి చోటు

### *మా బౌలింగ్ ఆప్షన్లు ఇవే: గవాస్కర్, ఇర్ఫాన్ పఠాన్*





ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం భారత జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది. జనవరి 19లోగా టీమ్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 19న ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో ఎవరు జట్టులో ఉంటారు? ఎవరిని పక్కన పెడతారు? అనేది ఆసక్తికరంగా మారింది. భారత మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, ఇర్ఫాన్ పఠాన్ కూడా తమ జట్లలో ఏ ప్లేయర్‌కు అవకాశం ఇచ్చామనేది వెల్లడించారు.

**మిడిలార్డర్ వారే: గవాస్కర్**

"వన్డేల్లో మిడిలార్డర్ అత్యంత కీలకం. నేను ఒకవేళ జట్టును ఎంపిక చేసే స్థానంలో కూర్చొని ఉంటే తప్పకుండా ఆటగాళ్ల గత ప్రదర్శనను పరిశీలిస్తా. కేఎల్ రాహుల్ వన్డే ప్రపంచ కప్లో అద్భుత ప్రదర్శన చేశాడు. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. అతడికి మద్దతు ఇవ్వాలి.

గత కొన్ని నెలలుగా అలా జరగలేదు. ఈసారి మాత్రం నేను జట్టులో చోటు ఇస్తా. నా టీమ్ శ్రేయస్ అయ్యర్‌కు నాలుగో స్థానం, కేఎల్ రాహుల్ ఐదో స్థానం, రిషభ్ పంత్ ఆరో స్థానం. ఇక ఇటీవల సెంచరీలు చేసిన సంజు శాంసన్ను పక్కన పెట్టలేం. అతడికి స్క్వాడ్‌లో అవకాశం ఇస్తా. జట్టు కోసం సెంచరీలు చేసిన బ్యాటర్‌ను ఎలా పక్కన పెట్టగలం? " అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు.

**ఆ ఇద్దరే స్పిన్నర్లు: ఇర్ఫాన్**

"జట్టులో బ్యాటింగ్, బౌలింగ్ సమతూకంగా ఉండాలి. అందుకే రవీంద్ర జడేజాను 8వ స్థానంలో ఆడిస్తా. అతడు బ్యాటింగ్ తోపాటు బౌలింగ్ కూడా చేయగలడు. కుల్‌దీప్‌ను స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా తీసుకుంటా. ఇక ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్‌కు బ్యాకప్ తెలుగు కుర్రాడు నితీశ్‌కు అవకాశం ఇస్తా. ఆస్ట్రేలియాలో ఆడటం తేలికైన విషయం కాదు. అతడు మాత్రం చాలా నిబ్బరంగా ఆడేశాడు. మూడో పేసర్‌గా సిరాజ్‌కే నా ఓట్ వేస్తా. అయితే, బుమ్రాతోపాటు షమీ ఉంటే మాత్రం సిరాజ్‌కు తుది జట్టులో అవకాశం ఇవ్వను. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. అతడు గాయం నుంచి కోలుకుంటాడని ఆశిస్తున్నా" అని ఇర్ఫాన్ తెలిపాడు.

**స్క్వాడ్ ఇదే..**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా, శుభమన్ గిల్, సంజు శాంసన్, సిరాజ్, నితీశ్ కుమార్ రెడ్డి

---

### విజయ్ హజారే ట్రోఫీలో సెంచరీల వర్షం..

# సెలక్టర్లకు కరుణ్ నాయర్ కొత్త సవాల్!



కరుణ్ నాయర్.. టెస్టుల్లోకి 2016లో అడుగుపెట్టాడు. ఒక్క ఏడాదిలో ఇంగ్లండ్ మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో మూడు టెస్టులు ఆడాడు. మొత్తం ఆరు టెస్టుల్లో 374 పరుగులు చేశాడు. అందులో ట్రిపుల్ సెంచరీ ఉండటం గమనార్హం. ఇంగ్లండ్‌పై ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి త్రిశతకం సాధించిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. అలాంటి ఆటగాడి కెరీర్ ఎలా ఉంటుందో ఊహించండి? కానీ, కేవలం సంవత్సరం తర్వాత అతడికి జట్టులో చోటు లేకుండాపోయింది. ఇప్పటికి ఎనిమిదేళ్ల నుంచి ఒక్క అంతర్జాతీయ మ్యాచ్లోనూ ఆడే అవకాశం రాలేదు. కానీ, ఇప్పుడు దేశవాళీలో దుమ్మురేపేసిన కరుణ్.. సెలక్టర్ల దృష్టిని తనపై పడేటట్లు చేశాడు. రాబోయే సిరీస్‌ల కోసం తనను పరిగణనలోకి తీసుకోవాలనేలా మారాడు. రెండేళ్ల కిందట సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు తాజాగా వైరల్‌గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో వరుసగా నాలుగు.. ఓవరాల్‌గా ఐదు సెంచరీలు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. దీంతో జగదీశన్ సరసన నిలిచాడు. టోర్నీలో ఔట్ కాకుండా 600+ పరుగులు చేసిన ఆటగాడిగానూ కరుణ్ ఘనత సాధించాడు.

***వారి స్థానంలో ఏమైనా అవకాశం?***

"డియర్ క్రికెట్... నాకు మరో ఛాన్స్ ఇవ్వు" అని డిసెంబర్ 10, 2022లో కరుణ్ నాయర్ పోస్టు పెట్టాడు. అప్పటినుంచి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఎప్పుడైతే దేశవాళీ క్రికెట్లో అదరగొట్టేశాడో.. సెలక్టర్లపై బయట నుంచి ఒత్తిడి పెరిగింది. ఓవైపు రోహిత్, విరాట్ కోహ్లి, శుభ్మన్ గిల్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నారు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ తోపాటు చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు తాను సిద్ధమని తన ఆటతో ప్రకటించిన కరుణ్ నాయర్‌పై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. విజయ్ హజారే వన్డే టోర్నీలో నిలకడగా సెంచరీలు చేయడం తేలికైన విషయం కాదు. మరోవైపు పన్నెండేళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీని నెగ్గాలనే లక్ష్యంతో భారత్ ఉంది.

***కేవలం నెట్ ప్రాక్టీస్ మాత్రమే చేశా: కరుణ్***

"రెండేళ్ల కిందట పెట్టిన పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. అయితే, అదంతా భావోద్వేగంతో పెట్టా. ఆరేడు నెలలు ఎలాంటి క్రికెట్ ఆడలేదు. రోజూ మూడు గంటలపాటు ప్రయాణించి కేవలం ప్రాక్టీస్ మాత్రమే చేసేవాడిని. ఆ సమయంలో చాలా బాధపడ్డా. ఏ ఫార్మాట్‌కు నన్ను పరిగణనలోకి తీసుకోలేదు..కానీ, వాటన్నింటిని పక్కన పెట్టేసి.. ముందుకు సాగాను. ఎప్పుడు అవకాశం వచ్చినా.. నా సత్తా ఏంటో చూపించడానికి సిద్ధమయ్యా" అని నాయర్ వెల్లడించాడు.

---

# పాకిస్థాన్ వెళ్లనున్న రోహిత్ శర్మ?



దానికి కూడా హైబ్రిడ్ వేదిక!

టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ పాకిస్థాన్ వెళ్లనున్నాడా? ప్రస్తుతం క్రీడా వర్గాల్లో హాట్‌టాపిక్ ఇదే. అటు టీమ్‌ఇండియా అభిమానుల్లోనూ ఇదే ప్రశ్న మెదులుతోంది. అందరూ దీనిపైనే చర్చించుకుంటున్నారు. మరి క్రీడా వర్గాల్లో ఈ చర్చ ఎందుకు వచ్చింది? అసలు రోహిత్ ఎందుకు పాకిస్థాన్ వెళ్లాలి? తెలుసుకుందాం

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నీ ఏదైనా సరే అందులో పాల్గొనే జట్ల కెప్టెన్లతో, బోర్డు ఓ మెగా ఈవెంట్ నిర్వహిస్తుంటుంది. అన్ని జట్ల కెప్టెన్లు టైటిల్‌తో ఫొటోషూట్‌లో పాల్గొంటారు. ఇదే ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ తమతమ స్ట్రాటజీల గురించి చర్చించుకుంటారు. అయితే టోర్నీకి ఆతిథ్యం ఇచ్చే దేశంలోనే ఈ ఈవెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

అయితే ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో ఐసీసీ మెగా ఈవెంట్, కెప్టెన్ల ఫొటోషూట్ నిర్వహించే ఛాన్స్ ఉంది. టోర్నీలో పాల్గొంటున్న జట్టు కెప్టెన్‌గా రోహిత్ అక్కడికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే పాకిస్థాన్‌తో ఉన్న భద్రతా కారణాల వల్ల భారత్ ఆ దేశంలో పర్యటించడమే లేదు. అలాంటిది మన కెప్టెన్ రోహిత్ ఈ ఫొటోషూట్ కోసం పాక్‌కు వెళ్తాడా? లేదా? అన్నది క్రీడా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

**ఒకవేళ వెళ్తే?**

ఈ ఫొటోషూట్ కోసం రోహిత్ పాకిస్థాన్ వెళ్తే మాత్రం సెన్సేషన్ అవుతుంది. ఈ టోర్నీకి కూడా వరల్డ్‌వైడ్‌గా విపరీతమైన బజ్ క్రియేట్ అవుతుంది. కానీ, రోహిత్ పాక్ వెళ్లడం అసాధ్యమే. ఆ దేశంతో దౌత్యపరంగా ఉన్న సమస్యల మధ్యలో బీసీసీఐ రోహిత్‌ను అక్కడకు పంపే సాహసం చేయదని విశ్లేషకుల మాట.

అయితే టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నట్లే, ఫొటోషూట్‌కు కూడా అదే ఫాలో అవుతారని తెలుస్తోంది. ఈ ఈవెంట్‌ను దుబాయ్ వేదికగా నిర్వహిస్తారని సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో?

కాగా, ఈ టోర్నీ ఫిబ్రవరి 19న ప్రారంభమై, మార్చి 09న ముగుస్తుంది. భారత్ తమ మ్యాచ్‌లు హైబ్రిడ్ మోడల్ విధానంలో భాగంగా దుబాయ్ వేదికగా ఆడనుంది. ఫిబ్రవరి 23న భారత్– పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.

***టోర్నీలో భారత్ పూర్తి మ్యాచ్‌లు***

*ఫిబ్రవరి 20 : భారత్ – బంగ్లాదేశ్– దుబాయ్*
*ఫిబ్రవరి 23 : భారత్ – పాకిస్థాన్– దుబాయ్*
*మార్చి 02 : న్యూజిలాండ్ – భారత్ – దుబాయ్*

---

# ఇండిగో సిబ్బందిపై అభిషేక్ శర్మ ఆగ్రహం



ఇండిగో సిబ్బందిపై భారత యువ క్రికెటర్ అభిషేక్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎయిర్ పోర్ట్ సిబ్బంది తనతో అనుచితంగా ప్రవర్తించారని సోమవారం ఆయన ఆరోపించా రు. తన ఒక్క రోజు హాలిడే మిస్ అయిపోయా అన్నాడు. సరైన సమయానికి వచ్చినా.. ఫ్లైట్ మిస్ కావడం పట్ల సీరియస్ అయ్యాడు. ఘటనపై ఇన్‌స్టా వేదికగా అభిషేక్ శర్మ స్పందించాడు. 'ఢిల్లీ విమానాశ్రయంలో నాకు చేదు అనుభవం ఎదురైంది. కౌంటర్ మేనేజర్ సుస్మితా మిట్టల్, సిబ్బంది ప్రవర్తన సరిగా లేదు. సరైన సమయంలోనే తాను కౌంటర్ వద్దకు చేరుకున్నాను. కానీ సిబ్బంది నన్ను అనవసరంగా వేరే కౌంటర్ వద్దకు పంపారు. ఆ కౌంటర్ వద్దకు వెళ్లగానే చెక్ ఇన్ క్లోజ్ అయిందని చెప్పారు. దీంతో నేను నా ఫ్లైట్ మిస్ అయ్యాను. నాకు ఒక్క రోజు హాలిడే సిబ్బంది తీరుతో వృథా అయింది. అనంతరం సిబ్బంది కనీసం ఎలాంటి సహకారం అందించలేదు. ఇలాంటి సిబ్బంది, ఎయిర్ లైన్స్‌ను నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు.' అని అభిషేక్ శర్మ ఇన్ స్టా స్టోరీ పెట్టాడు. మరోవైపు అభిషేక్ శర్మ ఇంగ్లాండ్‌తో జనవరి 22 నుంచి ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో పాల్గొనాల్సి ఉంది.

---

### లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు..

# కనిపించకుండా పోయిన స్టార్ మహిళా రెజ్లర్!!



అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో కార్చిచ్చు ఇంకా కొనసాగుతూనే ఉంది. అస్సలు శాంతించడం లేదు. ఇప్పటికే 24 మంది ప్రాణాలు కోల్పోగా, చాలా మంది క్షతగాత్రులయ్యారు. మిలియన్ల కొద్ది ఆస్తుల నష్టం వాటిల్లింది. అయితే ఈ కార్చిచ్చులో మాజీ లేడీ WWE స్టార్ మెలినా కనిపించకుండా పోయారని తెలిసింది. ప్రస్తుతం ఆమె కనపడకుండా పోవడం చర్చనీయాంశమైంది. ఆమెకు ఏమైందో అని అంతా ఆందోళన చెందుతున్నారు

అమెరికాలోని లాస్ ఏంజెలెస్ ప్రాంతంలో కార్చిచ్చు ఎన్నో ఇళ్లను బుగ్గి చేసింది. దీని కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది ఆచూకీ తెలియలేదు. తీవ్రమైన గాలులు వీస్తుండటం వల్ల మంటలు ఒక చోట నుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే లక్షల మంది తమ నివాసాలను ఖాళీ చేసి వెళ్తున్నారు.

అయితే ఈ క్రమంలోనే మ్యాటర్ ఆఫ్ ప్రైడ్ రెజ్లింగ్ కమ్యూనిటీ ఓ షాకింగ్ ట్వీట్ పెట్టింది. రెండు సార్లు WWE Diva ఛాంపియన్ మెలినా నావా పెరెజ్ మిస్ అయినట్లు ట్వీట్ చేసింది. "లాస్ ఏంజెలెస్‌ను దహిస్తోన్న కార్చిచ్చు పరిణామాల మధ్య WWE లెజెండ్ మెలినా జాడ తెలియకపోవడం మాకు బాధ కలిగిస్తోంది. ఎవరైనా ఆమెను చూస్తే, ఆమె గురించి తెలిసినా మాకు సమాచారం ఇవ్వండి ప్లీజ్, థ్యాంక్యూ" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఆమె ఫ్యాన్స్ ఆందోళన చెందారు.

అయితే ఈ ట్వీట్ చేసిన తర్వాత కాసేపటికి మరో ట్వీట్ చేసింది రెజ్లింగ్ కమ్యూనిటీ. మెలినా కాంటాక్ట్ లోకి వచ్చినట్లు పేర్కొంది. ఆమె సేఫ్ గానే ఉన్నట్లు తెలిపింది. తమ ట్వీట్ కు స్పందించి సమాచారం అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపింది.



బ్లో అప్
అన్ను

# ఆదితి, అర్జున్ జోడీగా..?





గతేడాది 'హేరామండీ' వెబ్సిరీస్లో తన నటనతో కట్టిపడేసిన బాలీవుడ్ తార అదితి రావ్ హైదరీ.. ఇప్పుడు మరో కొత్త సిరీస్లో రావడానికి సిద్ధమవుతోంది. ఆమె, అర్జున్ రాంపాల్ జంటగా 'ఓ సాథి రే' అనే వెబ్ సిరీస్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి 'లైలా మజ్ను' ఫేమ్ సాజిద్ అలీ దర్శకత్వం వహిస్తున్నారు. "సినిమాలతో పాటు.. సిరీస్లతోనూ ఓటీటీ వేదికగా సత్తాచాటుతున్న అదితి.. ఈ రొమాంటిక్ డ్రామాలో మునుపెన్నడూ పోషించని పాత్రలో కనిపించనుంది. వివాహేతర సంబంధం చుట్టూ తిరిగే ఈ సిరీస్ ను ఇంతియాజ్ అలీ నిర్మించనున్నారు. ఇందులో అదితి, అర్జున్ జోడీ అలరించేలా ఉంటుంది. పూర్వనిర్మాణ పనుల్లో ఉన్న ఈ సిరీస్ చిత్రీకరణను ఫిబ్రవరిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నార'ని అదితి సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# గల్లీ బోయ్-2 సన్నాహాలు





ముంబయి మురికివాడల్లో నివసిస్తూ ర్యాప్ సింగర్ కావాలని కలలుకనే మురాద్ అనే అబ్బాయి జీవితం చుట్టూ తిరిగే చిత్రం 'గల్లీ బోయ్'. బాలీవుడ్ కథానాయకుడు రణ్వీర్సింగ్, అలియా భట్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. జోయాఅక్తర్ తెరకెక్కించారు. ఇందులో ఏదోక రోజు మనకి కూడా సమయం వస్తుందని నమ్మే గల్లీ బోయ్గా అదరగొట్టారు రణ్వీర్. 2019లో విడుదలైన ఈ సినిమాకు కొనసాగింపుగా 'గల్లీ బోయ్ 2'ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెల్లో అందాల తార అనన్య పాండే, విక్కీ కౌశల్ నాయకా నాయికలుగా కనిపించనున్నట్లు సమాచారం. "ఖో గయే హమ్ కహాన్" ఫేమ్ అర్జున్ వరైన్ సింగ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఇందులో నటించడానికి విక్కీ, అనన్య ఉత్సాహంగా ఉన్నారు. వీరిద్దరి జోడీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా కనిపిస్తుంది. మునుపెన్నడూ పోషించని శక్తిమంతమైన పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్ని మొదలు పెట్టింది చిత్రబృందం" అని విక్కీ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# 'నన్ను క్షమించండి'

నటి అన్నుపై దర్శకుడు త్రినాథరావు నక్కిన చేసిన అనుచిత వ్యాఖ్యలు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తాజాగా దర్శకుడు క్షమాపణలు చెప్పారు. "అను, నా మాటలవల్ల బాధపడ్డ మహిళలందరికీ నా క్షమాపణలు తెలియజేస్తున్నా. నా ఉద్దేశం ఎవరినీ బాధ పెట్టడం కాదు. తెలిసి చేసినా తెలియకుండా చేసినా తప్పు తప్పే. మీరంతా పెద్ద మనసు చేసుకొని నన్ను క్షమిస్తారని కోరుకుంటున్నా" అని అన్నారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు.

ఆదివారం సాయంత్రం హైదరాబాద్లో నిర్వహించిన తన కొత్త సినిమా 'మజాకా' టీజర్ లాంచ్ ఈవెంట్లో అన్నుపై త్రినాథరావు కామెంట్స్ చేశారు. ఆమె శరీరాకృతి గురించి మాట్లాడడం చర్చనీయాంశమైంది. మరోవైపు, సెకండ్ హీరోయిన్




పేరు...' (మర్చిపోయినట్టుగా) అంటూ దర్శకుడు తాగడానికి నీళ్లు అడిగి చర్చకు తెర తీశారు.

సందీప్ కిషన్ హీరోగా త్రినాథరావు తెరకెక్కిస్తున్న చిత్రమే 'మజాకా'. రీతూ వర్మ హీరోయిన్. రావు రమేశ్, 'మన్మథుడు' ఫేమ్ అన్షు కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని టీజర్ లాంచ్ ఈవెంట్ను నిర్వహించారు. ఫిబ్రవరి 21న సినిమా విడుదల కానుంది.

## మహిళా కమిషన్ నోటీసులు?

దర్శకుడు త్రినాథరావు నక్కిన చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు మహిళా కమిషన్ నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. దర్శకుడు తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరుతూ చైర్పర్సన్ నేరెళ్ల శారద ఈ నోటీసులు జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. అన్నును ఉద్దేశించి దర్శకుడు తినాథరావు మాట్లాడుతూ.. సినిమా కోసం ఎలా సన్నద్ధమవ్వాలని చెప్పానో ఆమె అలా చేసిందంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఆయన కామెంట్స్ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.



# లీక్ బెదిరింపులపై 'గేమ్ ఛేంజర్' ఫిర్యాదు

తాము అడిగినంత డబ్బు ఇవ్వకపోతే 'గేమ్ ఛేంజర్' సినిమాని లీక్ చేస్తామంటూ బెదిరించిన వారిపై చిత్ర బృందం సైబర్ క్రైమ్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సినిమా విడుదలకు ముందు నిర్మాతలతోపాటు టీమ్లోని కొందరు కీలక వ్యక్తులకు వాట్సాప్, సోషల్ మీడియా వేదికగా డబ్బు ఇవ్వాలంటూ బెదిరింపులు వచ్చాయి.

అడిగిన మొత్తాన్ని ఇవ్వకపోతే మూవీని లీక్ చేస్తామంటూ కొందరు బ్లాక్ మెయిల్ చేశారు. మూవీ రిలీజ్కు రెండు రోజుల ముందు కీలక సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. మరోవైపు, సినిమా రిలీజైన రోజే ఆన్లైన్లో లీక్ చేశారు. ఆధారాలు సేకరించిన చిత్ర బృందం.. 45మందితో కూడిన ముఠాపై తాజాగా ఫిర్యాదు చేసింది. ఈ ముఠా వెనుక ఉన్నదెవరు? అనే కోణంలో పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నట్టు సమాచారం. మరోవైపు, సోషల్ మీడియా వేదికగా సినిమాపై నెగెటివిటీ సృష్టిస్తున్న కొన్ని ఖాతాలపైనా 'గేమ్ ఛేంజర్' టీమ్ కంప్లైంట్ ఇచ్చింది. రామ్చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన చిత్రమిది. సంక్రాంతి కానుకగా ఈనెల 10న

# అజిత్పై ప్రముఖుల ప్రశంసలు

దుబాయ్ కారు రేసింగ్లో సత్తాచాటిన అజిత్కు ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రేసింగుకు రెండు రోజుల ముందు ప్రమాదంనుంచి బయటపడిన ఈ హీరో పోటీల్లో టాప్లో నిలిచారు. 'అజిత్ కుమార్ రేసింగ్ పేరుతో ఇటీవల ఒక రేసింగ్ టీమును ప్రకటించిన ఆయన తాజాగా తన టీమ్తో కలిసి దుబాయ్ వేదికగా జరుగుతోన్న 24 హెచ్ దుబాయ్ కారు రేసింగ్లో పాల్గొని విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దీంతో సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అగ్ర కథానాయకుడు రజనీకాంత్, సమంత సోషల్ మీడియాలో అజిత్ను ఉద్దేశించి పోస్టు పెట్టారు.

**'అభినందనలు అజిత్.. నువ్వు సాధించావు. లవ్యూ' - రజనీకాంత్**

"అజిత్ కుమార్, ఆయన టీముకు హృదయపూర్వక అభినందనలు. గొప్ప సంకల్పంతో సవాళ్లను అధిగమించి ప్రపంచ వేదికపై భారతీయ జెండాను ఎగురవేయడం నిజంగా స్ఫూర్తిదాయకం. మీరు, మీ టీమ్ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా"– పవన్ కల్యాణ్.

'మీరు ఇప్పటివరకు సాధించిన విజయాలతో ఆగిపోకుండా.. మిమ్మల్ని మీరు




మెరుగుపరుచుకుంటూ ముందుకుసాగుతున్నారు. కష్టపడితే ఏదైనా సాధించొచ్చు అనే దానికి మీరే ప్రత్యక్ష ఉదాహరణ'

***- సమంత***

'తొలి రేసులో అజిత్ కుమార్ రేసింగ్ టీమ్ అసాధారణమైన విజయాన్ని సాధించింది. నా స్నేహితుడు అజిత్ వైవిధ్యమైన అభిరుచుల్లో సత్తా చాటుతున్నారు. ఇవి గర్వకారణమైన క్షణాలు'

***- కమల్హాసన్***

'అజిత్ సర్.. ఇది అద్భుతమైన విజయం. మీ టీమ్ అందరికీ శుభాకాంక్షలు. మీ విజయాన్ని చూసి నేను థ్రిల్ అయ్యాను. మన దేశానికి, తమిళనాడుకు మరింత కీర్తిని తీసుకురావాలని కోరుకుంటున్నా' –ఉదయనిధి స్టాలిన్

***షాలినికి థాంక్స్ చెప్పిన అజిత్..***

రేసులో గెలిచిన ఆనందాన్ని అజిత్ తన కుటుంబసభ్యులతో పంచుకున్నారు. తన భార్య షాలినికి థాంక్స్ చెప్పారు. ఆమెను ఆప్యాయంగా హత్తుకున్నారు. 'షాలు నన్ను ఈ రేసులో పాల్గొనడానికి అనుమతించినందుకు నీకు ధన్యవాదాలు' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్గా మారింది.